Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు

ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 339 | హైదరాబాద్ | ఆదివారం 25 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

# దేశంలో థర్డ్ ఫ్రంట్!

## జాతీయ రాజకీయాలతో కేసీఆర్ రీ ఎంట్రీ

**గతంలో కేసీఆర్ నోట థర్డ్ ఫ్రంట్ మాట విన్నాం. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి సారించి పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత జాతీయస్థాయి రాజకీయాల అంశం పక్కన పెట్టినట్లు కనిపించినా, కేసీఆర్ మాత్రం జాతీయ రాజకీయాల్లో కీలకంగా మారబోతున్నారు. కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలను కలుపుకొని జాతీయ స్థాయిలో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.**

- ఫాంహౌస్ వేదికగా వ్యూహరచన
- బలహీన పడుతున్న బీజేపీ
- బలంపుంజుకోని కాంగ్రెస్
- బీజేపీ, కాంగ్రెస్ లేకుండా జట్టు
- కీలకంగా మారనున్న గులాబీ బాస్

(ప్రజాతీర్పు ప్రతినిధి,హైదరాబాద్)

త్వరలోనే జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారి, ఢిల్లీ పీఠాన్ని శాసించే స్థాయిలో రీ-ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొనడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ సీఎం కేసీఆర్ మదిలో ఉన్న థర్డ్ ఫ్రంట్ విషయాన్ని ప్రస్తావించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో




ఉత్సాహం రెట్టింపు అయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బలహీనపడుతోందని, అటు ప్రతిపక్ష కాంగ్రెస్ వైఫల్యాల వల్ల దేశంలో కాంగ్రెసేతర, బీజేపీయేతర శక్తుల అవసరం త్వరలోనే పరాకాష్టకు చేరుకుంటుందన్నది కేటీఆర్ మాట. ఈ క్రమంలో బీఆర్ఎస్, ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.


### ఫాంహౌస్‌లో వ్యూహం

ఉద్యమ నేతగా, సీఎంగా కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో వ్యూహాలు పన్నుతుంటారు. ఆయన ఎప్పుడు అక్కడికి వెళ్లినా సరికొత్త వ్యూహంతో జనంలోకి వస్తారు. ఉద్యమ సమయం నుంచి ఆయనది అదే బాట. ఎవరెన్ని చెప్పినా, ఎర్రవెల్లికి వెళ్లారంటే ప్రత్యర్థులను చిత్తు చేసే వ్యూహంతో ఆయన దెబ్బకొడుతారు. గత ఎన్నికల తర్వాత ఆయన ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారని విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొడుతూ ఈసారి జాతీయ రాజకీయాలే లక్ష్యంగా ఆయన పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో కేటీఆర్ వ్యాఖ్యల కోసం థర్డ్ ఫ్రంట్ కోసం తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో బీజేపీ సొంత మెజారిటీ కోల్పోయి మిత్రపక్షాలపై ఆధారపడాల్సి రావడం, మరోవైపు కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమిలో అంతర్గత విభేదాలు బయటపడుతుండటం వంటి పరిణామాలను బీఆర్ఎస్ నిశితంగా పరిశీలిస్తోంది. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ నాయకత్వం వైఫల్యం చెందిందని భావిస్తున్న అనేక ప్రాంతీయ పార్టీలకు బలమైన, అనుభవజ్ఞుడైన ప్రత్యామ్నాయ నాయకత్వం అవసరంగా మారింది. ఈ ఖాళీని భర్తీ చేయడానికే కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

### పార్టీలతో సంప్రదింపులు..

ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ పీఠాన్ని కదిలించేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల నేతలతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కీలకమైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, జేడీఎస్, బిజూ జనతాదళ్, వైఎస్ఆర్‌సీపీ వంటి ఇతర రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల అగ్రనేతలతో ఆయన టచ్‌లో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ సర్కార్ వివక్ష, ప్రాంతీయ ఆత్మగౌరవం వంటి నినాదాలతో థర్డ్ ఫ్రంట్‌ను బలోపేతం చేయాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ యోచనపై రాజకీయాల్లో చర్చ ప్రారంభమైంది. ఏది ఏమైనా కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ అంశం తెరపైకి వస్తుందా? లేక ప్రచారంగా మిగిలిపోతుందా వేచి చూడాల్సిందే.





## ఇన్‌స్టాలోకి ఇందిర కోడలు..

## తొలి పోస్టుతోనే మైండ్ బ్లాక్

న్యూఢిల్లీ, అక్టోబరు 24 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తొలిసారిగా ఖాతా ప్రారంభించారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో తన పరిచయం, ప్రేమ, కలిసి గడిపిన తొలి రోజుల జ్ఞాపకాలను పంచుకున్నారు. నవంబర్ 10న విడుదల కానున్న తన జ్ఞాపకాల పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పరిచయ వీడియోను తొలి పోస్టుగా ఉంచారు. దాదాపు 2 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో తమ జీవితంలోని ప్రేమ, నవ్వులు, మధుర జ్ఞాపకాలను ఆమె గుర్తుచేసుకున్నారు. ఇంగ్లండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉన్న ఓ చిన్న గ్రీకు రెస్టారెంట్‌లో రాజీవ్ గాంధీని తొలిసారి కలిసిన సందర్భాన్ని సోనియా

-2వ పేజీలో



## ఆపరేషన్ సిందూర్..

## ట్రంప్ నోట మళ్లీ అదే పాట

వాషింగ్టన్, అక్టోబరు 24 (ప్రజాతీర్పు)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. అణ్వాయుధాలు కలిగిన భారత్ , పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ గొప్పలుపోయారు. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలను ఆపానని చెప్పుకొచ్చారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఫ్లోరిడాలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై మే 2025లో భారత్ ప్రతీకార దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఐక్యరాజ్య సమితి నుంచి ఎలాంటి సహకారం లేకపోయినా.. యుద్ధాన్ని నిలువరించినట్లు

-2వ పేజీలో

## రక్షణ రంగంలో భారత్‌ను సూపర్‌పవర్‌గా నిలుపుదాం

- అతిపెద్ద భాగస్వామిగా తెలంగాణను తీర్చిదిద్దుదాం
- 'రక్ష ఎక్స్‌పో 2026' కర్టెన్‌రైజ్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- త్వరలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0 విడుదల చేస్తామని వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 24 (ప్రజాతీర్పు)

రక్షణ రంగంలో భారత్ సూపర్‌పవర్‌గా ఎదగాలని.. ఆ దిశగా తెలంగాణ అతిపెద్ద భాగస్వామిగా ఉండాలనేదే తన అభిమతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.




అందుకు పారిశ్రామికవేత్తల సహకారం అవసరమన్నారు. రాష్ట్రానికి త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0ను విడుదల చేయబోతున్నామని, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అది ఉంటుందని పేర్కొన్నారు. భారత ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్‌లో భాగంగా 'రక్ష ఎక్స్‌పో 2026' నిర్వహించనున్నారు. దానికి సన్నాహకంగా 'రక్ష ఎక్స్‌పో

-2వ పేజీలో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉద్యోగాలు హరించే భూతంలా కాకుండా, కొత్త అవకాశాలను సృష్టించే సాంకేతిక పరిజ్ఞానంగా చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు పిలుపునిచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, కొత్త ఆవిష్కరణలకు సిద్ధం కావాలని సూచించారు. ఈరోజు హైదరాబాద్‌లో డేటా, ఏఐ, ఇన్నోవేషన్ రంగాల్లో పనిచేస్తున్న రాండమ్ ట్రాప్స్ సంస్థ భారతదేశ ప్రధాన కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ రంగంలో తెలంగాణ ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, భవిష్యత్తు సాంకేతిక పరిణామాలపై ఆయన మాట్లాడారు.



### ఏఐని చూసి భయపడొద్దు.. అవకాశాలను

# అందిపుచ్చుకోండి

- ఏఐని 'భూతం'గా చిత్రీకరించడం సరికాదు.. యువతలో భయాలు కాదు, భరోసా నింపాలి
- హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దాలి.. పెట్టుబడులకు
- రాండమ్ ట్రాప్స్ భారతదేశ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన కేటీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ఏఐపై భయాలు వద్దు.. నైపుణ్యాలను పెంచుకోవాలి ప్రతి సాంకేతిక విప్లవం తొలుత కొన్ని భయాలను, సందేహాలను సృష్టించినప్పటికీ, కాలక్రమేణా కొత్త రంగాలకు, ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో బ్యాంకింగ్ రంగంలో కంప్యూటర్ల ప్రవేశాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేస్తూ, మార్పులను అడ్డుకోవడం కంటే వాటికి అనుగుణంగా మారడమే అభివృద్ధికి మార్గమన్నారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనతో ఆగిపోకుండా, దానిని ఎలా

-2వ పేజీలో

## ప్రజాస్వామ్య పరిరక్షణలో మహిళా జర్నలిస్టుల పాత్ర కీలకం..




హైదరాబాద్, అక్టోబరు 24 (ప్రజాతీర్పు)

ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడంలో, సమాజంలో అణగారిన వర్గాల గొంతుకను బలంగా వినిపించడంలో మహిళా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (మెఫీ), తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని టూరిజం ప్లాజా హోటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా పాత్రికేయులు హాజరయ్యారు.జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర

-2వ పేజీలో



## మేడిగడ్డ బ్యారేజీపై

## ప్రజాప్రతినిధుల క్షేత్రస్థాయి పరిశీలన

ఉప్పల్, అక్టోబరు 24 (ప్రజాతీర్పు)

మేడిగడ్డ బ్యారేజీ ప్రస్తుత పరిస్థితి, వృథాగా వెళు్తన్న నీటిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం, ప్రాజెక్టు పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి, వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, నీటి ప్రవాహం, వృథాగా వెళ్తున్న నీటిని వారు నిశితంగా పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజాధనంతో నిర్మించిన భారీ సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, నిర్వహణ, నీటి వనరుల వినియోగంపై క్షేత్రస్థా యిలో సమీక్షించాల్సిన అవసరాన్ని ఈ పర్యటన ప్రాధాన్యంగా నిలిపింది.

### ప్రాజెక్టుల పరిరక్షణకు నిరంతర పర్యవేక్షణ అవసరం

తెలంగాణలో వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, రైతుల జీవనోపాధికి సాగునీటి ప్రాజెక్టులు కీలకంగా ఉన్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులు ఆశించిన ప్రయోజనాలను అందించాలంటే నిర్మాణ నాణ్యత, నిర్వహణ, భద్రత, నీటి నిల్వ సామర్థ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం. మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు నీటి వనరులను సమర్థవంతంగా

-2వ పేజీలో

### ప్రజాస్వామ్య పరిరక్షణలో

# మహిళా జర్నలిస్టుల పాత్ర కీలకం..

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు జస్టిస్ జి. రాధారాణి, మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి (ఐపీఎస్) , తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్, ఐ జె యు స్టీరింగ్ కమిటీ సభ్యులు డి.అమర్, ఎస్.ఎన్.సిన్హా, ఐజేయు అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్ము, సెక్రెటరీ జనరల్ డి.సోమసుందర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్టులు స్వప్న, టీయూడబ్ల్యూజే మహిళా విభాగం కన్వీనర్ రాజేశ్వరి కళ్యాణం, అత్తలూరి అరుణ, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.



**నిజాలను నిగ్గుతేల్చడమే జర్నలిజం కర్తవ్యం: జస్టిస్ రాధారాణి**

సదస్సులో జస్టిస్ జి. రాధారాణి కీలక ఉపన్యాసం చేస్తూ... జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని . స్వతంత్ర పత్రికారంగం లేకుండా ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు.ప్రశ్నించే తత్వమే పత్రికారంగానికి ప్రాణవాయువని, నిష్పాక్షికమైన వాస్తవాలను సమాజం ముందుంచడమే జర్నలిస్టుల కర్తవ్యమని అన్నారు. రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఎ) భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రసాదిస్తే, అధికరణ 19(2) బాధ్యతాయుతమైన పరిమితులను నిర్దేశించిందని గుర్తుచేశారు. డిజిటల్ మాధ్యమాలు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో అసత్య ప్రచారాలు, డీప్‌ఫేక్, ఏఐ సాంకేతికత వల్ల విశ్వసనీయతకు ముప్పు వాటిల్లుతోందని, వాస్తవాల పరిశీలన (ఫ్యాక్ట్ చెకింగ్) ఎంతో అవసరమని సూచించారు. కార్యాలయాల్లో పని ప్రదేశ వేధింపుల నిరోధక (పోష్) చట్టాన్ని మీడియా సంస్థలు పక్కాగా అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు తగిన రక్షణ, వృత్తిపరమైన సమాన అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు.

**ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు: మంత్రి సీతక్క**

రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... భయంతో ఏ మహిళా తన గొంతును నొక్కేసుకోకూడదని స్పష్టం చేశారు. చేతిలో మైక్ పట్టుకున్న మహిళ శత్రువు కాదని, సమాజ హితం కోసం నిలదీసే పాత్రికేయులు వ్యవస్థకు ఎన్నటికీ ముప్పు కారని ఆమె ఉద్ఘాటించారు. “మహిళల ప్రగతిని బట్టే ఆ సమాజ ప్రగతి ఆధారపడి ఉంటుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏనాడో చెప్పారు. మేం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసమే పోరాడుతున్నాం తప్ప, ఎవరి భిక్షనూ కోరడం లేదు” అని తేల్చిచెప్పారు. విధి నిర్వహణలో మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, వ్యక్తిత్వ హననం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ కోసం మహిళా జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

**న్యాయం కోసం నిలబడే శక్తి మహిళలకుంది: ఐపిఎస్ సుమతి**

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి (ఐపీఎస్) మాట్లాడుతూ... మహిళలు ప్రతి సమస్యను సమగ్ర కోణంలో విశ్లేషించే సామర్థ్యం కలిగి ఉంటారని, వారు కేవలం డెస్క్‌లకు మాత్రమే పరిమితం కాకుండా ఫీల్డ్ రిపోర్టింగ్‌లో ముందుండి నిర్భయంగా, నేతృత్వం వహిస్తూ ప్రజాస్వామ్యానికి సరికొత్త దిశానిర్దేశం చేయాలని కోరారు.మహిళలు అన్నిశీటిని అధిగమిస్తేనే ముందుకు వచ్చే పరిస్థితులు వుంటాయని వివరించారు. వివిధ రంగాలలో మహిళలు రాణించడం సాధారణ విషయం కాదని, అనేక అవాంతరాలను అధిగమించాల్సి ఉంటుంది అని చెప్పారు.కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్ మాట్లాడుతూ... న్యూస్‌రూమ్‌లలో మహిళా జర్నలిస్టులు తమ ప్రాధాన్యాన్ని నిరూపించుకోవాలని, సానుభూతితో కూడిన మానవీయ కథనాలను సమాజానికి అందించాలని పేర్కొన్నారు.అంతకుముందు ఐజేయూ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్ము ప్రారంభోపన్యాసం చేస్తూ క్షేత్రస్థాయిలో మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలను వివరించారు. ఇటీవల రీతిక చోప్రా వంటి జర్నలిస్టులు ఎన్నికల సంఘం, ఎస్ ఐ ఆర్ గురించి నిర్భయంగా కథనాలు రాసారని గుర్తు చేశారు.

# ఇన్‌స్టాలోకి ఇందిర కోడలు.. తొలి పోస్టుతోనే మైండ్ బ్లాక్

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఆ సమయంలో ఇంగ్లండ్‌లో తనకు నచ్చిన ఇటాలియన్ వంటకాలు దొరికే ప్రదేశాల కోసం వెతికేవారని చెప్పారు. స్నేహితులతో కలిసి వెళ్లిన ‘పర్సిటీ రెస్టారెంట్’లో రాజీవ్‌తో పరిచయం ఏర్పడిందని తెలిపారు. అక్కడికి యూరప్, భారత్‌కు చెందిన విద్యార్థులు వచ్చేవారు.“ఆ రోజుల్లో ఇంగ్లండ్‌లో ఆహారం అంతగా బాగుండేది కాదు. ఇప్పుడు ఉన్నన్ని రెస్టారెంట్లు అప్పట్లో లేవు” అని ఆమె గుర్తుచేసుకున్నారు. తనకు అలవాటైన రుచులకు దగ్గరగా ఉండే ఆహారం కోసం వెతుకుతుండగా ఆ రెస్టారెంట్ గురించి తెలిసిందని వివరించారు.

రాజీవ్‌ను మొదటిసారి చూసినప్పుడే ఆయనతో కలిసి జీవించాలనే భావన కలిగిందని సోనియా చెప్పారు. తమకు పరిచయం ఏర్పడటానికి ఓ ఉమ్మడి స్నేహితుడు కారణమని తెలిపారు. “ఆయన చాలా సున్నితమైన వ్యక్తిలా కనిపించారు. అందంగా కూడా ఉండేవారు. అయితే ఆయనలోని సున్నితత్వం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. తొలిసారి కలిసినప్పుడు కలిగిన ఆ అనుభూతిని ఎప్పటికీ మర్చిపోలేను” అని పేర్కొన్నారు.

**పరిచయం క్రమంగా ప్రేమగా..**

తొలుత స్నేహితులుగా ఉన్న తామిద్దరం పార్టీలకు వెళ్లడం, పర్యాటక ప్రాంతాలను సందర్శించడం వంటి కార్యక్రమాల్లో కలిసి పాల్గొనేవారమని ఆమె వెల్లడించారు. విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఓ ప్రేమికుల దినోత్సవ వేడుకకు కూడా వెళ్లినట్లు గుర్తుచేసుకున్నారు. తమ పరిచయం క్రమంగా ప్రేమగా మారిన తీరును ఈ వీడియోలో వివరించారు.

సోనియా గాంధీ తన జ్ఞాపకాల పుస్తకాన్ని పరిచయం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లోనూ పోస్టులు పెట్టారు. అందులో తన జీవితాన్ని ప్రేమ, బాధ్యత, నష్టాలు, తనదైన స్థానాన్ని కనుగొనే ప్రయాణంగా అభివర్ణించారు. కేంబ్రిడ్జ్‌లో 1965లో మొదలైన పరిచయం 1968లో వివాహానికి దారితీసింది. అనంతరం రాజీవ్ గాంధీ ప్రధానిగా పనిచేశారు. 1991లో ఎన్నికల ప్రచార సమయంలో ఆయన హత్యకు గురయ్యారు. ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకంలో ఇటలీలోని బాల్యం నుంచి భారత్‌లో జీవితం, గాంధీ కుటుంబంలోకి అడుగుపెట్టడం, అత్త ఇందిరా గాంధీతో అనుబంధం, హిందీ నేర్చుకోవడం, భారతీయ ఆహార అలవాట్లకు మారడం వంటి అంశాలు ఉన్నాయి. సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడం, 1984లో ఇందిరా గాంధీ హత్య, 1991లో రాజీవ్ గాంధీ హత్య వంటి కుటుంబ విషాదాలనూ ఈ పుస్తకం ప్రస్తావిస్తుంది. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి విజయం సాధించిన తర్వాత ప్రధాని పదవిని స్వీకరించకుండా పార్టీ నాయకత్వం వహించాలన్న సోనియా నిర్ణయం కూడా ఇందులో ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా గాంధీ, తన వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ ప్రయాణంతో ముడిపెట్టి ఈ పుస్తకంలో వివరించనున్నారు. నవంబర్ 10న పుస్తకం విడుదలైన తర్వాత ఆమె జీవితంలోని వ్యక్తిగత అనుభవాలు, కుటుంబ విషాదాలు, రాజకీయ నిర్ణయాలపై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ అగ్రనేత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ అనూహ్య నిర్ణయంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా కొత్త సంచలనం మొదలైంది. దశాబ్దాల తరబడి ఆచితూచి అడుగులు వేస్తూ, సామాజిక మాధ్యమాలకు ఆమడదూరంలో ఉంటూ వచ్చిన ఈ కురువృద్ధురాలు ఉన్నట్టుండి ‘ఇన్‌స్టాగ్రామ్’లోకి అడుగుపెట్టడం వెనుక అసలు ఆంతర్యమేమిటి? ఆ తొలి పోస్టు ద్వారానే ఆమె యావత్ దేశానికి ఇచ్చిన సరికొత్త సందేశం ఏమిటి?రాజకీయ తెరవెనుక నిశ్శబ్ద వ్యూహకర్తగా పేరొందిన సోనియా గాంధీ, గురువారం అధికారికంగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ప్రారంభించారు. సామాజిక మాధ్యమాల్లో తన తొలి అడుగులోనే, వచ్చే నెలలో విడుదల కానున్న తన ఆత్మకథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ (దీవశ్రీశీఅస్త్రఅఅస్త్ర: ూా జీశీబతీఅవఎ శీట ూాశీజవ) ముఖచిత్రాన్ని, తొలి ప్రతులను ఆవిష్కరిస్తూ వీడియోను పంచుకున్నారు. కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి ఆనందోత్సాహాల మధ్య మిఠాయిలు పంచుకుంటూ, పుస్తక ప్రతులను పరిశీలిస్తున్న దృశ్యాలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అంతర్మథన ప్రయాణం: “ఈ పుస్తకం కేవలం నా జీవిత విశేషాలు మాత్రమే కాదు; ప్రేమ, కర్తవ్యం, అపార నష్టం, సమాజంలో ఓ సముచిత స్థానాన్ని వెతుక్కునే ప్రయాణపు అంతర్మథనం” అని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఇటలీలో సాదాసీదా బాల్యం నుంచి, కేంబ్రిడ్జ్‌లో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీతో ప్రేమ వివాహం, నెహ్రూ--గాంధీ కుటుంబ బాధ్యతలు, దేశ రాజకీయాల్లో అనివార్య ప్రవేశం వంటి ఎన్నో చారిత్రక ఘట్టాలను ఆమె ఇందులో విడమరిచి రాశారు.

అనిశ్చితికి తెర: గతంలో రచయితలు, ‘పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా’ మధ్య కొన్ని అంశాలపై ప్రతిష్టంభన తలెత్తడంతో ఈ పుస్తక ప్రచురణ నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. తాజాగా ఆ ఊహాగానాలకు తెరదించుతూ ప్రముఖ ప్రచురణ సంస్థ ‘హార్పర్‌కాలిన్స్ ఇండియా’ ఈ పుస్తకాన్ని నవంబరు 10న దేశవ్యాప్తంగా విడుదల చేయడానికి రంగం సిద్ధం చేసింది. దశాబ్దాల రాజకీయ ఒడిదుడుకులను ప్రత్యక్షంగా చూసిన సోనియా అంతరంగం ఈ పేజీల్లో ఎలా ఆవిష్కృతమైందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఏఐని చూసి భయపడొద్దు.. అవకాశాలను అందిపుచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించుకోవాలి, ప్రపంచ పోటీలో ఎలా ముందుండాలి అనే అంశాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌తో పాటు కొత్త విషయాలను నేర్చుకోవడం, అవసరమైనప్పుడు పాత పద్ధతులను వదిలి కొత్త విధానాలను స్వీకరించడం నేటి ఉద్యోగ ప్రపంచంలో కీలకమని చెప్పారు. ఏఐను ‘భూతం’గా అభివర్ణిస్తూ ప్రజల్లో భయాలు కలిగించడం సరైన విధానం కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సాంకేతిక మార్పులను అర్థం చేసుకుని, వాటిని ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించుకునేలా ప్రభుత్వాలు విధానాలను రూపొందించాలని సూచించారు.

**ఉపాధి కల్పనలో ప్రైవేట్ రంగానిదే కీలక పాత్ర**

ప్రభుత్వాలు అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగం అభివృద్ధి చెందేలా అవసరమైన పరిస్థితులను సృష్టించడం ముఖ్యమని కేటీఆర్ అన్నారు. పెట్టుబడులు పెట్టే సంస్థలకు అనవసరమైన అడ్డంకులు లేకుండా చూడటం, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా మరిన్ని ఉద్యోగాల సృష్టికి అవకాశం ఉంటుందని వివరించారు. మంచి రహదారులు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా, మెరుగైన రవాణా, శాంతిభద్రతలు, నాణ్యమైన పట్టణ మౌలిక సదుపాయాలు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకమని పేర్కొన్నారు. పరిశ్రమలు ప్రశాంతంగా పనిచేసే వాతావరణాన్ని కల్పించడంతో పాటు, సంస్థలు విస్తరించేందుకు ప్రభుత్వాలు సహకరించాలని సూచించారు.

**హైదరాబాద్ ఐటీ ప్రగతికి గత ప్రభుత్వంలో కృషి**

గత పదేళ్లలో తెలంగాణలో ఐటీ రంగం అభివృద్ధికి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ సంస్థలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు తమ ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (+జజం), అంతర్జాతీయ పెట్టుబడులు, సాంకేతిక సంస్థలు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం ఐటీ సేవలకే పరిమితం కాకుండా, ఏఐ పరిశోధన, డేటా సైన్స్, ఉత్పత్తుల అభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలకు కూడా ప్రధాన కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాండమ్ ట్రప్స్ వంటి సంస్థలు నగరంలో తమ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా సాంకేతిక రంగానికి, యువత ఉపాధి అవకాశాలకు మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**వ్యవసాయం నుంచి వైద్యం వరకు సాంకేతిక పరిష్కారాలు**

సిరిసిల్లలో తాము చేపట్టిన ‘సాగు-బాగు’ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం కల్పించవచ్చని కేటీఆర్ వివరించారు. పంటలకు సోకే చీడపీడలను ఫొటోల ద్వారా గుర్తించి, వాటి నివారణకు అవసరమైన సూచనలు అందించే పరిష్కారాలను ఈ కార్యక్రమంలో ప్రయోగాత్మకంగా వినియోగించినట్లు తెలిపారు. ఇదే తరహాలో వైద్యం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, ప్రభుత్వ సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సేవల నాణ్యతను పెంచవచ్చని పేర్కొన్నారు. సాంకేతికత కొద్దిమందికే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి రావాలని అభిప్రాయపడ్డారు.

**కొత్త వ్యాపారాలు.. కొత్త ఉపాధి అవకాశాలు**

స్విగ్గీ, జొమాటో, జెప్టో, బ్లింకిట్ వంటి డిజిటల్ వేదికలు కొత్త వ్యాపార నమూనాలకు, ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేశాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే విధంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లు, సాంకేతిక సంస్థలు భవిష్యత్తులో కొత్త ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేస్తూ యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించాలని సూచించారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, యువతను భవిష్యత్తు ఉద్యోగాలకు సిద్ధం చేయడం ద్వారా తెలంగాణ సాంకేతిక ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు.

### రక్షణ రంగంలో భారత్‌ను

# సూపర్‌పవర్‌గా నిలుపుదాం

(మొదటి పేజీ తరువాయి)

2026 కర్టన్‌రైజ్‌ను హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో శనివారం సీఎం ప్రారంభించి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష, అంతర్గత భద్రత రంగాలకు చెందిన 90 మందికిపైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీల ముఖ్య ప్రతినిధులు సీనియర్ సైనికాధికారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విదేశీ కాన్సులేట్‌ల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ‘భారత ఫ్యూచర్‌సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ విజయవంతానికి పారిశ్రామిక వేత్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. రక్షణ రంగానికి చెందిన భాగస్వాములందరితో ఒకే వేదికపై చర్చించే అంతర్జాతీయ వేదికగా రక్ష ఎక్స్‌పోను తీర్చిదిద్దాలన్నదే తన ఆలోచన అని తెలిపారు. “డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్, బీడీఎల్, మిథాని, టాటా, లాక్‌హీడ్ మార్టిన్, ఎయిర్‌బస్, సాఫ్రాన్, స్కైరూట్ వంటి కంపెనీలతో రక్షణ రంగంలో మనం ఛాంపియన్లుగా ఉన్నాం. దేశంలోనే హైదరాబాద్ వ్యూహాత్మకంగా కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరమే కాదు.. అనేక కీలక పరిశోధన సంస్థలకు నిలయంగా ఉంది.భారత సైన్యం, వైమానిక దళాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన వ్యూహాత్మక కేంద్రాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో సముద్ర తీరం లేని ఏకైక రాష్ట్రమైన తెలంగాణ భారత నౌకదళానికి కీలక సేవలందిస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో నౌకాదళ రాడార్ కేంద్రం నిర్మాణంలో ఉంది. ఈ రంగానికి అత్యంత ప్రతిభావంతులైన యువత అవసరం ఉంది. ఆ దిశగా యువతను తీర్చిదిద్దేందుకు ఐఐటీ, ట్రిపుల్‌ఐటీ, ఎన్ఐటీ, ఐఐఎస్‌బీ, బిట్స్ వంటి ఉత్తమ విద్యాసంస్థలు రాష్ట్రంలో ఉన్నాయి. నైపుణ్యాలున్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని హైదరాబాద్‌లో నిర్మిస్తున్నాం. ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్న ఇంక్యుబేటర్లు ఇక్కడ ఉన్నాయి’ అని సీఎం అన్నారు.

**2047 నాటికి జీడీపీలో 10 శాతం వాటా లక్ష్యం**

‘యుద్ధం కోసమే కాకుండా..శాంతిని కాపాడేందుకూ ఆయుధాలు అవసరం. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి కూడా వ్యూహాత్మక ఆధిక్యాన్ని అందిస్తుంది. రక్షణ రంగంతోపాటు స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ, డ్రోన్ టెక్నాలజీ వంటి అనేక అనుబంధ రంగాల్లో ఉన్న పారిశ్రామిక వేత్తలు ఈ లక్ష్యాన్ని సాకారం చేయాలని ఆకాంక్షిస్తున్నా. తెలంగాణ అభివృద్ధిపై నాకో స్పష్టమైన దార్శనికత ఉంది. దేశ జనాభాలో ప్రస్తుతం రాష్ట్ర వాటా సుమారు 2.5 శాతం. జీడీపీలో తెలంగాణ 5 శాతాన్ని అందిస్తోంది. 2047 నాటికి ఆ వాటాను 10 శాతం సాధించాలన్నదే నా లక్ష్యం. ఈ దార్శనికతను సాకారం చేయడంలో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్, వాటి అనుబంధ రంగాలే కీలకం’ అని సీఎం అన్నారు.

**పెట్టుబడి మీది.. లాభాల పూచీ మాది**

‘తెలంగాణలో పెట్టుబడులు పెట్టే దిశగా రూపొందించుకున్న ప్రణాళికలను రెట్టింపు చేయాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. మీ లక్ష్యాన్ని సాధించేందుకు మా నుంచి ఎలాంటి సహకారం కావాలో చెబితే సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే ప్రతీ పెట్టుబడిదారుడితో నేనే స్వయంగా మాట్లాడతా. ప్రస్తుతం ఇక్కడున్న మీ కంపెనీల్లో పెట్టుబడులను రెట్టింపు చేస్తే.. మీ లాభాలను రెట్టింపు చేసే పూచీ మాది. రక్షణ రంగంలో దేశాన్ని సూపర్‌పవర్‌గా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి పనిచేద్దాం’ అని సీఎం పిలుపునిచ్చారు.

**రూ.32,850 కోట్లకు ఏరోస్పేస్, రక్షణ రంగ ఎగుమతులు: ఉత్తమ్**

2023-24లో తెలంగాణ నుంచి ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రూ.15,900 కోట్లుగా ఉన్న ఎగుమతులు ప్రస్తుతం రూ.32,850 కోట్లకు చేరాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి అంతర్జాతీయ సంస్థలతోపాటు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, బీడీఎల్, పలు ప్రత్యేక విడిభాగాల తయారీ సంస్థలు హైదరాబాద్ పారిశ్రామిక బలానికి నిదర్శన మన్నారు. ఆదిభట్లలో టాటా-బోయింగ్ భాగస్వామ్యంతో అపాచీ హెలీకాప్టర్ల ప్రధాన బాడీ నిర్మాణ భాగాలను తయారు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.

**రాబోయే రోజుల్లో భారీగా పెట్టుబడులు: బాబా కల్యాణి**

పన్నెండేళ్ల క్రితమే తమ కంపెనీని హైదరాబాద్‌లో ప్రారంభించామని, రాబోయే రోజుల్లో మరింత భారీ పెట్టుబడులు పెట్టే దిశగా ఆలోచన చేస్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త బాబా కల్యాణి తెలిపారు.

**పారిశ్రామికాభివృద్ధిలో విద్యుత్తు సరఫరా కీలకం: భట్టి విక్రమార్క**

ఏరోస్పేస్ రంగంలో చిన్న పరికరం లేదా విడి భాగం వందలాది ప్రాణాలకు భద్రత కల్పిస్తుందని, ప్రయాణికులకు ఆ పరికరాన్ని తయారు చేసిన సంస్థ గురించి తెలియకపోయినా దాని నాణ్యతపై నమ్మకమే ముఖ్యమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ‘ప్రజా జీవితంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రశంసలు లేకపోయినా బాధ్యతతో పనిచేసే వ్యవస్థల ద్వారానే విశ్వసనీయత ఏర్పడుతుంది. పారిశ్రామిక ప్రణాళికల విజయవంతానికి నమ్మకమైన ఆర్థిక విధానాలతోపాటు నిరంతర విద్యుత్తు సరఫరా అందించే వ్యవస్థ అవసరం. కేవలం సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా ఉత్పత్తి షెడ్యూళ్లకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన విద్యుత్తును అందిస్తాం’ అని భట్టి హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. ఐక్యరాజ్యసమితికి ఒక్క ఫోన్ కాల్ కూడా చేయకుండా.. కేవలం దౌత్యపరమైన మార్గాల ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలను నిలువరించానని, అయినా నోబెల్ శాంతి బహుమతి రాలేదని నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు పాకిస్థాన్ విషయంలో మూడో దేశం జోక్యాన్ని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అమెరికా మధ్యవర్తిత్వం ఏమీ లేదని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. పాకిస్థాన్ అభ్యర్థన మేరకు.. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు జరిపిన చర్చలు సఫలం కావడంతో మిలిటరీ చర్యను నిలిపివేసినట్లు పేర్కొంది.

# మేడిగడ్డ బ్యారేజీపై ప్రజాప్రతినిధుల క్షేత్రస్థాయి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. నీరు వృథాగా వెళ్లకుండా అందుబాటులో ఉన్న వనరులను ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా వినియోగించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన సూచించింది.

**రైతుల ప్రయోజనాలకు సాగునీటి ప్రాజెక్టులు కీలకం**

సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అవసరమైన సమయంలో నీరు అందించడం, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ముఖ్యమైన అంశాలు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణలో తలెత్తే సమస్యలను గుర్తించడం, సాంకేతిక నిపుణులతో వాటి స్థితిగతులను అంచనా వేయించడం, అవసరమైన చర్యలు చేపట్టడం కీలకం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం, ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగం, సాగునీటి ప్రయోజనాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు పరిస్థితిపై సమగ్ర సాంకేతిక పరిశీలన జరిపి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు సమీక్షలు అవసరం**

ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టుల భద్రత, నిర్వహణ, నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. సాగునీటి వనరులు రైతులకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా వినియోగించడంతో పాటు, ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను పారదర్శకంగా ప్రజలకు తెలియజేయడం కూడా ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# తస్మాత్ జాగ్రత్త.. గంజాయి చాక్లెట్లతో పిల్లలకు ముప్పు!

**హైదరాబాద్, అక్టోబరు 24 ప్రజాతీర్పు**



వచ్చిందిరా బిడ్డ వచ్చిందిరా కన్నా వచ్చింది రా కొడుకా గంజాయి చాక్లెట్లు వచ్చిందిరా గంజాయి చాక్లెట్ దాన్ని పట్టబోకు బిడ్డ దాన్ని ముట్ట బోకు బిడ్డ వద్దు వద్దు గంజాయి అలవాటు వద్దు గంజాయి కి అలవాటు పడితే నీ బతుకులు అగ్గి పాలు బుగ్గి పాలు రా దాని అలవాటున పడకురా అది నీకు దినదినం గండం గా మారుతుంది నీ బతుకంతా చిందర వదన అవుతుంది నువ్వు చదువుకోవాలని పట్టణం కు పంపిస్తే ఉద్యోగం చేయాలని పట్టణానికి పంపిస్తే నువ్వు మంచిగా బతకాలని పట్టణాలకు పంపిస్తే ఎవరితోటో సోపతి గాళ్లతోటో డ్రగ్స్ గంజాయి కి అలవాటు పడ్డావు నీ కుటుంబం చిన్న భిన్నం మీ తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖం లో మునిగిపోతారు నువ్వు మంచిగా చదువుకోవాలని మంచి ఉద్యోగం చేయాలని మంచి భవిష్యత్తు నీకు ఉండాలని నీ ఖర్చులకు చేను చేలుకా పొలము గొడ్డు గోదా నాగ నటరా అమ్మి తాకట్టు పెట్టి నీ బంగారు భవిష్యత్తు కోసం కోటి కలలు కన్న తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకోండి మంచి భవిష్యత్తు దిద్దుకోండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి నీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది మీరు నిషా కు అలవాటు పడితే తల్లిదండ్రుల గుండెలు ఆగిపోయి నీకు చివరి చూపు చూసి భాగ్యం కలుగకుండా తల్లిదండ్రులు శవాలుగా ముగిలిపోతారు యువకుల్లారా నేటి యువత మీరందరూ గంజాయి డ్రగ్స్ ముట్టనని ప్రతిజ్ఞ చేయండి గంజాయి అమ్ముతున్న వారిని ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ వాళ్లకు పట్టించండి మీకు అండగా పోలీసు వాళ్ళు ఎక్సైజ్ వాళ్ళు ప్రభుత్వం నిలుస్తుంది అందరి కలిసి గంజాయి డాగ్స్ అరికట్టడానికి రండి ముందుకు రండి పసుల రవికుమార్ పటేల్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ డిటిఎఫ్ కరీంనగర్ సామాజిక సేవకులు కవి రచయిత.



# వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వామే యువతకు చల్లా భరోసా

**హరి శంకర్ కు అభిమానుల సన్మానం**

**(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి కరీంనగర్) అక్టోబర్ 24**

బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లా హరి శంకర్ ను సిరిసిల్లకు చెందిన పలువురు ఆభిమానులు కలిసి సన్మానించారు ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ ముక్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని ఏన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసగించి పాలన చేతగాక సామాన్యులను, యువతను పూర్తిగా గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు,గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, ప్రజలంతా సుఖసంతోషాలతో గడిపారని చల్లా గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, రాబోయే రోజుల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కూసం నారాయణ, సోయినేని మహేష్, కోమటిరెడ్డి చంద్రశేఖర్, అంచ సుకుమార్ రెడ్డి, గోవిందు వినయ్ కుమార్, నారెడ్ల సుదీర్ బాబులు పాల్గొన్నారు.



# పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు...

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) అక్టోబర్ 24.**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను గుర్తుచేయడం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించారు. మొదటి విభాగంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) హోదా వరకు ఉన్న సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి కింది అంశాలను కేటాయించారు.

1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు. 2. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా? రెండో విభాగంలో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) మరియు ఆపై హోదాల్లో ఉన్న అధికారులకు కింది అంశాలను కేటాయించారు.. పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?

2. క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా.. ఈ వ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆలోచనలు, అనుభవాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం కల్పించారు.

# సైబర్ నేరగాళ్ల మ్యూల్ ఖాతాలపై పోలీసుల కొరడా!

- **కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 29 కేసులు నమోదు.. 122 మంది నిందితుల గుర్తింపు**

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 24**

సైబర్ నేరాలకు పాల్పడే ముఠాలకు బ్యాంకు ఖాతాలను సమకూర్చడం, కమీషన్ల ఆశతో ఇతరుల ఆర్థిక లావాదేవీలకు సహకరించడం వంటి కార్యకలాపాలపై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. సైబర్ మోసాలకు వినియోగిస్తున్న మ్యూల్ బ్యాంకు ఖాతాలకు సంబంధించి కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు 29 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించారు. ఈ కేసుల్లో మొత్తం 122 మందిని నిందితులుగా గుర్తించగా, వారిలో 89 మందికి సంబంధించి అరెస్టులు లేదా చట్టపరమైన నోటీసుల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 33 మందికి సంబంధించి అరెస్టు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు.

### 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక దర్యాప్తు

కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో భాగంగా మ్యూల్ ఖాతాల వినియోగంపై పోలీసులు దృష్టి సారించారు. ఇతరుల బ్యాంకు ఖాతాలను ఉపయోగించుకొని మోసపూరితంగా నగదు బదిలీ చేయడం, అక్రమ లావాదేవీలకు ఖాతాలను అందించడం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, కరీంనగర్ వన్‌టౌన్ పరిధిలో 6 కేసులు, 20 మంది నిందితులు ఉండగా, 13 మందిపై చర్యలు పూర్తయ్యాయి. కరీంనగర్ టూటౌన్‌లో 5 కేసులు, 26 మంది నిందితులు ఉండగా, 16 మందిపై చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ త్రీటౌన్ పరిధిలో 2 కేసుల్లో 12 మంది నిందితులను గుర్తించి, 10 మందిపై చర్యలు పూర్తిచేశారు. కరీంనగర్ రూరల్ పరిధిలో ఒక కేసులో ఆరుగురు నిందితులు ఉండగా, ఒకరిపై చర్యలు పూర్తయ్యాయి. జమ్మికుంట టౌన్‌లో 3 కేసులకు సంబంధించి 15 మంది నిందితుల్లో 11 మందిపై, హుజూరాబాద్ టౌన్‌లో 2 కేసులకు సంబంధించి 10 మందిలో తొమ్మిది మందిపై చర్యలు పూర్తయ్యాయి.



### పలు పోలీస్ స్టేషన్లలో చర్యలు పూర్తి

కొత్తపల్లి పరిధిలో 2 కేసుల్లో ఐదుగురు, చొప్పదండి, ఇల్లందకుంట, గంగాధర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కో కేసుకు సంబంధించి వరుసగా ఐదుగురు, ఐదుగురు, ఆరుగురు నిందితులపై చర్యలు పూర్తయ్యాయి. మానకొండూరు పరిధిలో 2 కేసుల్లో ముగ్గురు నిందితులు ఉండగా, ఒకరిపై చర్యలు పూర్తయ్యాయి. ఎల్ఎండి కాలనీ పరిధిలో ఒక కేసులో ఏడుగురు నిందితుల్లో ఆరుగురిపై చర్యలు తీసుకున్నారు. సైదాపూర్ పరిధిలో ఒక కేసులోని నిందితుడిపై చర్యలు పూర్తయ్యాయి. వీణవంక పరిధిలో ఒక కేసులో నిందితుడికి సంబంధించి అరెస్టు ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. కేశవపట్నం, రామడుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ తరహా కేసులు నమోదుకాలేదని పోలీసులు వెల్లడించారు.

### బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇస్తే చట్టపరమైన చర్యలు

మ్యూల్ బ్యాంకు ఖాతాల వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, ఓటీపీలు లేదా బ్యాంకింగ్ వివరాలను అపరిచిత వ్యక్తులకు అందించడం, కమీషన్ల ఆశతో ఇతరుల లావాదేవీలకు తమ ఖాతాలను వినియోగించేందుకు అనుమతించడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లకు తమ ఖాతాల ద్వారా నగదు బదిలీ చేసేందుకు సహకరించే వ్యక్తులు కూడా దర్యాప్తు పరిధిలోకి వస్తారని, నేరంలో వారి పాత్ర ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఆశతో తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలను అప్పగించవద్దని ప్రజలకు సూచించారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు సమాచారం, పిన్‌లు, ఓటీపీలు ఎవరికీ వెల్లడించకూడదని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా సైబర్ మోసాలు ఎదురైతే వెంటనే సంబంధిత పోలీసులను సంప్రదించాలని, సైబర్ ఆర్థిక మోసాల విషయంలో జాతీయ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల అప్రమత్తత కీలకమని, నేరగాళ్లకు ఆర్థిక లావాదేవీల ద్వారా సహకరించే వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఇంటింటి సర్వే

**కురవి అక్టోబర్ 24(ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్ సూచనలతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది.మండల ఉపాధ్యక్షులు సుంచు శేఖర్ అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ బండ రాజేశ్వరి – రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలిమిశెట్టి రామకృష్ణ కార్యక్రమం నిర్వహించబడింది.పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదును సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును పొందాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, గ్రామ నాయకులు జనగాం మల్లేష్,అబ్బగాని నాగేష్, మరియు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# టస్కా సభ్యురాలిగా ఒగ్గు లక్ష్మి యాదవ్ నియామకం

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24 ప్రజా తీర్పు):**



ఎల్లారెడ్డిపేట మండల (టస్కా) సభ్యురాలుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు ఒగ్గు లక్ష్మి యాదవ్ ను నియమిస్తూ టస్కా(తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య లేఖ నెంబర్ 55 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. టస్కా సభ్యురాలిగా వయోవృద్ధుల సంరక్షణ, తల్లిదండ్రులను పోషించని కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించే కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు.వయోవృద్ధుల సంరక్షణ చేయని కుమారులు పోలీస్ స్టేషన్ కు వృద్ధులు వచ్చి ఫిర్యాదు చేస్తే టస్కా సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఓగ్గు లక్ష్మీ యాదవ్ తో పాటు మరో ముగ్గురు సభ్యులు కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఒగ్గు లక్ష్మి యాదవ్ మాట్లాడుతూ తనను టస్కా సభ్యురాలిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు జనపాల శంకరయ్య కు, రాష్ట్ర కార్యదర్శి చేన్నమాధవ్ ని రామరాజుకు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం నారాయణ కు, కోశాధికారి దొంత దేవదాసు కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# కీసర నుంచి శబరిమలకు అయ్యప్ప భక్తుల మహాపాదయాత్ర ప్రారంభం

**(వినోద్, ప్రజా తీర్పు, కీసర,మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 24**

తెలంగాణ రాష్ట్రం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం కీసర గ్రామం డివిజన్--1కు చెందిన అయ్యప్ప మాలధారులు అత్యంత భక్తిశ్రద్ధలతో శబరిమల మహాపాదయాత్రను ప్రారంభించారు. ?స్థానిక శ్రీ వరాల అయ్యప్ప స్వామి దేవాలయంలో కఠిన దీక్షలో ఉన్న ఆరుగురు స్వాములు ఇరుముడులు ధరించి శబరిమల దిశగా పాదయాత్రను ఆరంభించారు. ఈ యాత్రలో చిక్కుడు పవన్ కళ్యాణ్ ముదిరాజ్, మొరుగు మహేష్ కుమార్, కండ్ల కొయ్య మణికంఠ ముదిరాజ్, నాగిని పృథ్వితేజ్ ముదిరాజ్, చిలుక రాజేష్ ముదిరాజ్, పెంట మణికంఠ ముదిరాజ్ పవిత్ర దీక్షతో అడుగులో అడుగు వేస్తూ పయనమయ్యారు.

### భక్తజనసంద్రమైన ఆలయ ప్రాంగణం

?పాదయాత్ర ఆరంభ సూచకంగా ఆలయ ప్రాంగణమంతా “స్వామియే శరణం అయ్యప్ప” నామస్మరణతో మార్మోగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు ఘనంగా వీడ్కోలు తెలిపి, శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నల్ల బాల్‌రెడ్డి, మహేష్ ముదిరాజ్, చిక్కుడు రమేష్ ముదిరాజ్, ముద్దం వెంకటేష్ యాదవ్, కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, సుమన్ బన్నీ, నర్సింగ్, శివ తదితరులు పాల్గొని స్వాములను అభినందించారు. అయ్యప్ప స్వాముల ఈ మహాపాదయాత్ర ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా సాగాలని, ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు తెలుగు రాష్ట్రాల ప్రజలందరిపై ఉండాలని భక్తులు మనసారా ఆకాంక్షించారు.

# వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట అక్టోబర్ 24 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**



త్వరలో జరగనున్న వరంగల్- ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నిక ల ఇంచార్జ్ గా నర్సంపేట నియోజకవర్గానికి నియమితులైన శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ని ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియ పైన చర్చించడం జరిగింది.

# అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చ

**( కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) అక్టోబర్ 24.**



జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి జగిత్యాల మున్సిపల్ పరిధి, నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ . జగిత్యాల జిల్లా కేంద్రంలో రూ.235 కోట్లతో నిర్మిస్తున్న 450 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వైద్య విద్యార్థులకు హాస్టల్ వసతులు త్వరగా అందుబాటులోకి వచ్చేలా పనులను పర్యవేక్షించాలని కలెక్టర్‌ను కోరారు. బీర్పూర్ మండలంలో కస్తూర్బా పాఠశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నందున, అందుబాటులో ఉన్న నూతన భవనంలోకి పాఠశాలను మార్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రోళ్లవాగు ప్రాజెక్టు పూర్తికి అవసరమైన 46 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగించాల్సి ఉన్నందున, సంబంధిత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ప్రాజెక్టు పనులు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ, నూకపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. జగిత్యాల పట్టణంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను ప్రజా అవసరాలకు వినియోగించే అంశంతో పాటు, దరూర్ క్యాంపు రామాలయం సమీపంలోని మైదానాన్ని మున్సిపల్ కి కేటాయించే అంశంపై చర్చించారు. దరూర్ క్యాంపు మైదానం చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, నిధులు మంజూరు కు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిని చుట్టుపక్కల గ్రామాలను కలుపుతూ విస్తరించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. విస్తరించిన మున్సిపల్ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరై, వివిధ సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన అంశాలతో ఏజెండాను రూపొందించే విధంగా సమావేశంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు కమిషనర్ సత్య ప్రణవ్ కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్ దుమల రాజ్ కుమార్ నాయకులు చందా పృథ్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుభాష్, ఎమ్మెర్వో రామ్మోహన్,సర్పంచుల ఫోరం బీర్పూర్ రాజగోపాల్ రావు, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- నిరవధిక సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మద్దతు

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 24**



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 12 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి శనివారం మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రజారోగ్య సేవల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకం

ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంతోపాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో వారి సేవలు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

### ఎన్నికల హామీలను అమలు చేయాలి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలోనూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలులో నిర్లక్ష్యం వహించడం విచారకరమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

### సమ్మెతో వైద్య సేవలకు అంతరాయం

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడి రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుదేవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వం, ఆ సేవలను అందించే ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### కరోనా సమయంలో సేవలందించిన ఉద్యోగులను విస్మరించవద్దు

కరోనా మహమ్మారి విజృంభించిన అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఎన్‌హెచ్‌ఎం ఆరోగ్య సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రాణాలకు తెగించి సేవలందించిన ఆరోగ్య సిబ్బంది పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు.

### రెగ్యులరైజేషన్‌తో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు మహిళా ఉద్యోగులకు చట్టబద్ధమైన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే న్యాయమైన సౌకర్యాలను వీరికి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### ఉద్యోగుల సంక్షేమంతోనే ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం

ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే అందులో పనిచేసే ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని వాసుదేవరెడ్డి సూచించారు. ఉద్యోగులను కేవలం తాత్కాలిక సిబ్బందిగా చూడకుండా, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే కీలక భాగస్వాములుగా గుర్తించాలని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించకుండా సమ్మెను అణచివేయాలని ప్రయత్నించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరపాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగులు సమ్మె విరమించి తిరిగి విధుల్లో చేరేలా ప్రభుత్వం సానుకూల వాతావరణం కల్పించాలని కోరారు.



# ఇల్లందు ఏరియాలో ఉత్సాహంగా రీజినల్ లెవెల్ ఫుట్‌బాల్ పోటీలు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) అక్టోబర్ 24**

సింగరేణి ఏరియాలోని 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో ఖౌూ ఉ +ూూ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ లెవెల్ ఫుట్‌బాల్ క్రీడా పోటీలను ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఇల్లందు, మణుగూరు ఏరియాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ క్రీడాకారుల ఆటతీరును వీక్షించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని, విజయం సాధించిన వారు గర్వపడాల్సిన అవసరం లేదని, ఓటమి పొందిన వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని తెలిపారు. క్రీడలు ఏకాగ్రతను, ఆలోచనా శక్తిని, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఫుట్‌బాల్ టీమ్ గేమ్ క్రీడాకారులందరూ సమన్వయంతో, కలిసికట్టుగా ఆడినప్పుడే విజయం సాధించగలరని అన్నారు. ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహభావం, జట్టుగా పనిచేసే తత్వాన్ని అభివృద్ధి చేసేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈపోటీలుఉత్కంఠభరితంగా, ఉత్సాహంగా సాగగా, మణుగూరు ఏరియా జట్టు విజయం సాధించింది. ఇరు జట్ల నుంచి ప్రతిభ కనబరిచిన బెస్ట్ ప్లేయర్లను ఎంపిక చేసి కంపెనీ స్థాయిలో నిర్వహించనున్న సింగరేణి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. కంపెనీ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్ సాధించి ఇల్లందు, మణుగూరు ఏరియాలకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు జనరల్ మేనేజర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అజ్మీరా తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, ఖౌూ+ూ కోఆర్డినేటర్ కిషోర్, జనరల్ కెప్టెన్ బాబురావు, రిఫరీలు సూర్య ప్రకాష్, చందు, మనుదీప్ రెడ్డి , క్రీడాకారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రోగులకు భరోసా.. వైద్య సేవలకు భరోసా!

- జీజీహెచ్‌లో కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మిక తనిఖీ.. రూ.6.5 కోట్ల వైద్య సదుపాయాల వినియోగంపై సమీక్ష

**(జక్కుల శ్రీకాంత్ ,ప్రజాతీర్పు ,ప్రతినిధి )అక్టోబర్ 24**

కరీంనగర్: ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)ను సందర్శించిన ఆమె వివిధ వార్డులు, ఓపీ, మహిళా వార్డు, సర్జికల్ విభాగాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో చేపడుతున్న మరమ్మతు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల వల్ల రోగులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు.గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందించేందుకు సుమారు రూ.6.5 కోట్లతో ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ యంత్రాలు, క్రిటికల్ కేర్ సెంటర్‌ను పరిశీలించారు. వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలపై వైద్యాధికారులతో సమీక్షించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.35 లక్షలతో ఏర్పాటు చేయనున్న రోగుల సహాయకుల విశ్రాంతి షెడ్డు పనులపైనా ఆరా తీశారు.కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీఎం రాహత్ పథకంతో రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం

- జిల్లా కలెక్టర్లతో సిఎస్ సంజయ్ జాజా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 24**




పీఎం రాహత్ పథకం(ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్)తో రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. పీఎం రాహత్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత బాధితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని సూచించారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. అత్యవసర సేవల కోసం 112, సీసీటీఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితులకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ శాంతయ్య, డాక్టర్ సంతోష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నమెట్టుపల్లిలో సాగు సంరక్షణ కార్యక్రమం

- యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి: మండల వ్యవసాయ అధికారి నాగమణి

**కోరుట్ల అక్టోబర్ 24 ప్రజాతీర్పు**

చిన్నమెట్టుపల్లి గ్రామ పంచాయతీ వద్ద శనివారం సాగు సంరక్షణ కార్యక్రమం (ఖేతీ బచావో అభియాన్) నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. యాసంగిలో వరి పంట సాగు చేసి రైతులు నష్టపోవద్దని, నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ఆరుతడి పంటలు సాగు చేసి లాభాలు పొందాలని సూచించారు.ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పెసర, మినుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హెచ్‌ఈఓ అన్వేష్ మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలపై అందించే సబ్సిడీ వివరాలతో పాటు ఆయిల్‌పామ్ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రహీం, ఏఈఓ ఫమీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సౌమ్యకు ఘనంగా నివాళులర్పించిన ఎక్సైజ్ శాఖ

**వరంగల్ రూరల్, అక్టోబర్ 24, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఈరోజు బహ తార కార్యక్రమము కుమారి కీ"శే" గాజుల సౌమ్య జాతీయ అమరవీరులుగా గుర్తించిన సందర్భముగాఏర్పాటుచేసిన శ్రద్ధాంజలి డిప్యూటీ కమిషనర్ దత్తరాజు గౌడ్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ పి. శ్రీనివాసరావు మరియు ఏ ఈ ఎస్ బ్రహ్మానంద రెడ్డి అర్బన్ ఎస్ హెచ్ ఓ స్వప్న గహన్మకొండ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ మరియు హెచ్ సి మరియు ఈసీకానిస్టేబుల్స్ అసోసియేషన్ సిడి. 4 చైర్మన్ వి. కొమురయ్య హనుమకొండ ప్రెసిడెంట్ కె లింగేశ్వర్ రూరల్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాస్.మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ మధుసూదన్ ' జనరల్ సెక్రెటరీ టి. సత్యనారాయణ గారు హెచ్. ప్రభాకర్, కోశాధికారులు కే సుధాకర్ బొజ్జల నరేష్.వీర స్వామి వారు ఘనంగా ఏర్పాట్లు చేసిన సందర్భంలో కుమారి ఓకే సౌమ్యకుకు ఘన నివాళులు అర్పించి స్ఫూర్తిదాయక చరిత్ర విధి నిర్వహణలో వీరమరణం గాదెనుగొప్పగాచెప్పుకోవడం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చరిత్రలో మొదటగా గుర్తించడం చాలా గర్వ కారణం ఈ సందర్భంగా (2)స శీ" రాల ఈ గాంజాయిని హరి కట్టడంలో కుమారి సౌమ్య సాహసము అందరికీ స్ఫూర్తిదాయకమని గౌ" డిప్యూటీ కమిషనర్ దత్తరాజ్ గౌడ్ గారు. చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దత్తరాజ్ గౌడ్ డిసి ఎక్సైజ్ క్లబ్ హన్మకొండ సుబేదారి లోసౌమ్యకునివాళులర్పించినారు. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలకు చేయూత.. యువతకు ప్రోత్సాహం అందిస్తున్న రాయిడి దుష్యంత్ రెడ్డి

## జాతీయ స్థాయి రగ్బీ టోర్నమెంట్‌కు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు

**నర్సంపేట అక్టోబర్ 24 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**



నర్సంపేట: క్రీడాకారులను ప్రోత్స హిస్తూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొం దించేందుకు నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు రాయిడి దుష్యంత్ రెడ్డి తన వంతు సహకారాన్ని అంది స్తున్నారు. ఇందులో భాగంగా ఎస్‌జీఎఫ్ (ఖ+ఖీ) అండర్-19 బాల బాలికల రగ్బీ స్టేట్ సెలక్షన్ కమ్ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా జట్టుకు స్పాన్సర్‌గా నిలిచి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి, వచ్చే నెల ఢిల్లీలో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి రగ్బీ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుల్లో బాయ్స్ విభాగం నుంచి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కే. సోమనాథ్, గర్ల్స్ విభాగం నుంచి వరంగల్ జిల్లా నర్సంపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు చెందిన బి. రక్షిత ఉన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు రాయిడి దుష్యంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే జాతీయ స్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకిగా మారకుండా క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువతకు అండగా.. క్రీడాకారుల విజయానికి తోడుగా.. రాయిడి దుష్యంత్ రెడ్డి!



# ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌కు చెక్!

## ఎంసీహెచ్‌లో మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్

**(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 24.**

కరీంనగర్: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) కరీంనగర్ జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పీఐఎంఎస్), ఐఎంఏ కరీంనగర్, ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో శనివారం ఎంసీహెచ్ భవనంలో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళా సిబ్బందికి ఉచిత మమ్మోగ్రఫీ పరీక్షలు నిర్వహించి, వైద్యులు అవసరమైన సలహాలు అందించారు. ప్రతిమ వైద్యురాలు డాక్టర్ గీతారెడ్డి రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. జీజీహెచ్ జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ శాలిని మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మహిళలు స్వీయ పరీక్షలు చేసుకోవడంతోపాటు వైద్యుల సూచన మేరకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ నవీన, డాక్టర్ అలీమ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కటారి, కార్యదర్శి డాక్టర్ విజయ్, కోశాధికారి డాక్టర్ మానస, ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్, ప్రతిమ వైద్య బృందం, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పండ్ల దుకాణాలు నడిపిస్తున్న వాటిని తొలగించాలని డిమాండ్ చేసిన ఫ్రూట్స్ అసోసియేషన్ అధ్యక్షులు

మహమ్మద్ గౌస్ భాయ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 24**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని షెడ్యూల్ బాలుర కళాశాల వసతి గృహము ఎదుట అక్రమంగా పండ్ల దుకాణాలు నడిపిస్తున్నారని పట్టణ ఫ్రూట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ భాయ్ ఆరోపించారు హాస్టల్ ముందు అక్రమంగా షెడ్లు వేసుకొని దుకాణాలు నడిపిస్తే ప్రశ్నించవలసిన హాస్టల్ వార్డెన్ టి రాజు, పట్టినట్టు వ్యవహరిస్తున్నారు మున్సిపాల్ ఆఫీస్ ఎదుట ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణాలు నడిపిస్తుంటే అధికారులు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు దీని వెనుక అక్రమంగా దుకాణాలు పెట్టిన వారికి లావాదేవీలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు వెంటనే మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ స్పందించి అక్రమ దుకాణం తొలగించాలని డిమాండ్ చేయడమైనది.



# రాజారాంపల్లిలో వృద్ధురాలు మృతి

- అంత్యక్రియలకు కుటుంబీకులు దూరం
- స్వయంగా దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్ సంగ రమేష్ యాదవ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 24 :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లికి చెందిన వృద్ధురాలు మేరుగు లక్ష్మి (70) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తం కావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్థానికుల కథనం మేరకు లక్ష్మి సుమారుగా 30 ఏళ్ల క్రితం తన మొదటి భర్త, పిల్లలకు దూరమై రాజారాంపల్లికి వచ్చి మరో వ్యక్తితో కలిసి జీవనం సాగించింది . కాగా కొన్నేళ్ల క్రితం ఆ వ్యక్తి మరణించడంతో ఆమె ఒంటరిగా పూరి గుడిసెలో జీవిస్తుంది. లక్ష్మి మృతి విషయాన్ని గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందజేయడంతో, ఆమె కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు నిరాకరించారని స్థానికులు తెలిపారు. దీంతో గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ దగ్గరుండి స్వయంగా మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించారు. సర్పంచ్ నిర్ణయాన్ని గ్రామస్తులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, కారోబార్ బొంగాని హరీష్, గ్రామ యువకులు భాస్కర్ రెడ్డి, బొంగాని సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేరళ లోక్‌భవన్‌లో నాన్‌వెజ్ బ్యాన్

కేరళ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే ఓం ప్రకాశ్ మాథుర్ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. లోక్‌భవన్‌లో మాంసాహారం వండటం, వడ్డించడాన్ని నిషేధించారు. దీనిపై కాంగ్రెస్, సీపీఐ(ఎం) తీవ్రంగా మండిపడ్డాయి. ప్రజలు ఏం తినాలో కూడా గవర్నరే నిర్ణయిస్తారా అంటూ ప్రశ్నించాయి. కేరళ ప్రజల ఆహార సంప్రదాయంలో ఎక్కువగా మాంసాహారమే ఉంటుందని, ఇలాంటి నిర్ణయాలు ఏంటని మండిపడ్డాయి. ఈ విమర్శలపై లోక్‌భవన్ అధికారులు స్పందించారు. గవర్నర్ శాకాహారి కాబట్టి అలాంటి నిర్ణయం తీసుకున్నారని.. ఈ నిర్ణయం మాథుర్‌తో పాటు ఆయన వ్యక్తిగత సహాయ సిబ్బందికి మాత్రమే వర్తిస్తుందని వివరించారు.

# కరువు ముప్పుపై సర్కారు నిర్లక్ష్యం

- పట్టభద్రుల ఓటరు నమోదు, సభ్యత్వాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 24**



ఎల్‌నినోప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఇల్లందునియోజకవర్గ ఇన్‌చార్జి చాడ కిషన్‌రెడ్డి విమర్శించారు. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు 15 కుటుంబాలుగా బీఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చాడ కిషన్‌రెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై గత ఆరు నెలలుగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గోదావరి, కృష్ణా నదుల నుంచి నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలను నింపాలని కేటీఆర్, హరీశ్‌రావు పలుమార్లు సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే కార్యాచరణ రూపొందించి, సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు, పార్టీ సభ్యత్వాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతున్నామని, కళాశాలలు, గ్రామాలు, పట్టణాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 12 వేల సభ్యత్వాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు, భూక్యా దళ్‌సింగ్ నాయక్, రాంపురం సర్పంచ్ బర్మావత్ శివకృష్ణ, బానోతు నరేష్, మహిళా నాయకురాలు ఆమేడ రేణుక, భానోత్ రామా నాయక్, భూక్యా లాలు, మాలోత్ పుల్‌సింగ్, నాగభూషణం, కామేపల్లి మండల నాయకులు అంతోటి అచ్చయ్య, మూడ్ కృష్ణ ప్రసాద్, మల్లంపాటి శ్రీనివాస్, సామా మోహన్‌రెడ్డి, కాటాల రాంబాబు, ఉద్యమకారులు దేవిలాల్, ఎస్.కే. నాగుల్‌మీరా, గుంపెనపల్లి అనంత రాములు, ఈసం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన కులగణనలో బీసీ కాలాన్ని పెట్టాలి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు డిక్లరేషన్లను అమలు చెయ్యాలి
- బిఎల్ఎఫ్ నాయకుల డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 14**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంసీపీఐయూ పార్టీ కార్యాలయం లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) సమావేశం పసులేటి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాయకులు, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి, సబ్బని రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బి ఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో 12/10/2026 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం పిలుపులో భాగంగా 2026 నవంబర్ 01 న మంచిర్యాల జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన కులగణనలో బీసీ కాలాన్ని పెట్టకుండా బీసీ ల జనాభా,ఆర్థిక, సామాజిక,రాజకీయ లెక్కలు తియ్యడం లేదు.దీనివలన బీసీలు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది.బీసీ కాలాన్ని పెట్టాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అదేవిదంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతు,బీసీ , ఎస్సీ , ఎస్టి డిక్లరేషన్లు చేసి అధికారంలోకి వస్తే మూడు డిక్లరేషన్లను అమలు చేస్తామణి హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి నేటికీ 3 సం.రాలు దాటిపోతున్న ఇచ్చిన డిక్లరేషనలను అమలు చెయ్యడం లేదని .వాటిని మూలకు పడేయ్యడం జరిగిందని బీసీ కాలాన్ని చేర్చాలని మూడు డిక్లరేషన్లు అమలు చేయాలని కేంద్ర, ప్రభుత్వంపై ఒత్తిడి తిసుకురావడం కోసం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందని సామాజిక సంస్థలు నాయకులు, ఆలోచన పరులు హాజరు కాగలరని బిఎల్ఎఫ్ పిలుపునిస్తుంది. ఈ సమావేశంలో సంకె రవి బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బిఎల్ఎఫ్ నాయకులు సబ్బని రాజేంద్ర ప్రసాద్, పసులేటి వెంకటేష్, కన్నూరి సమ్మయ్య,తోగరి రాహులు,జెంజర్ల శేఖర్ శంభోజీరాజేష్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

# శిల్పారామం మాదాపూర్ లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి, అక్టోబరు 24 ప్రజా తీర్పు**



శిల్పారామం మాదాపూర్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ గీతికా కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య నివేదన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువర్యులు శ్రీమతి లక్ష్మి కృష్ణ శిష్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. మూషిక వాహన, జతిస్వరం, కులుకగా, దశావతారాలు, కృష్ణ శబ్దం, ఏకదంతాయ, మరకత మణిమయ, శివ తాండవం, ఆనంద నర్తనం, కళింగ నర్తనం మొదలైన అంశాలను ప్రదర్శించారు. కళాకారులు స్ఫూర్తి, లౌక్య శ్రీ, గీతిక, కనిష్క, మాన్విత, మనోజ్ఞ, అమూల్య, సహస్ర, సాహిత్య, యశోద, త్రినయని, అక్షయ తదితరులు తమ నాట్య ప్రతిభతో మెప్పించారు.



# ఏడుపాయలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- భక్తుల భద్రతకు ఇనుప కంచె ఏర్పాటు చేయాలి – బీజేపీ డిమాండ్

**పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 24 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, భద్రతా చర్యలు పటిష్టం చేయాలని బీజేపీ పాపన్నపేట మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎండోమెంట్ అధికారులకు వినతిపత్రం సమర్పించి, అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ.. ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నప్పటికీ, వారికి అవసరమైన కనీస సౌకర్యాలు, భద్రత కల్పించడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ముఖ్యంగా నీటిలో మునిగి భక్తులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఇలాంటి ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

### భక్తుల భద్రతకు ఇనుప కంచె ఏర్పాటు చేయాలి

వనదుర్గ డ్యామ్ నుంచి చెక్‌డ్యామ్ మీదుగా అమ్మవారి ఆలయం ముందు వరకు కాలువకు ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. భక్తుల ప్రాణాలను కాపాడేందుకు శాశ్వత భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

ఏడుపాయల టేకులబుడ్డి వైపు ఉన్న ప్రాంతాల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్, ఎండోమెంట్ అధికారులు తక్షణమే స్పందించాలని సంతోష్ చారి కోరారు.



## మాసాయిపేట మండల కేంద్రంలో రైతుల ప్రక్షాన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా రాస్తారోకో

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) అక్టోబర్ 24**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాసాయిపేట మండల కేంద్రంలో రైతులకు సరిగా కరెంటు రావడం లేదని చేతుదాకా వచ్చిన పంట అందకుండా పోతుందన్న భయం రైతులు వెంటాడుతుందని కాంగ్రెస్ పార్టీ రైతులను మానసికంగా వేధిస్తుందని రైతుల పక్షాన సబ్ స్టేషన్ దగ్గర బి ఆర్ఎస్ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై నాణ్యమైన కరెంటు ఇవ్వాలని రైతులకు క్రాప్ట్ హాలిడే ప్రకటించి ఎకరాకు 30000 రూపాయలను పరిహారంఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి మండల స్థాయి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన సిటీ బస్ టర్మినల్ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన.

- 100 రోజుల్లో నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యం.
- ఉప్పల్ రింగ్ రోడ్డు, చౌరస్తాలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించే దిశగా చర్యలు.
- ఉప్పల్ ట్రాఫిక్‌కు చెక్.. బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలకు ఊరట!.

**మేడిపల్లి, అక్టోబర్ 24. ( ప్రజాతీర్పు)**




మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ వద్ద రూ. 3.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన సిటీ బస్ టర్మినల్‌కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. బోడుప్పల్, పీర్జాదిగూడ, ఉప్పల్ పరిసర ప్రాంత ప్రజల ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ టర్మినల్ లక్ష్యమని తెలిపారు. 100 రోజుల్లో నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలు 367 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ. 12,888 కోట్లు ఆదా చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. పీఎం ఈ-డ్రైవ్ కింద రాష్ట్రానికి మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని తెలిపారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 1,400 కోట్ల బకాయిల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పు నుంచి రైతులు, ప్రజలను కాపాడాలి!

- నాలుగు సూత్రాల విపత్తు నివారణ ప్రణాళిక అమలు చేయాలి.
- ప్రభుత్వానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరు గాంధీరావు సూచన.

**బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు ఎల్లారెడ్డిపేట**



ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు విపత్తు నివారణ ప్రణాళికను రూపొందించి పటిష్టంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ రాజకీయవేత్త కొండూరు గాంధీరావు కోరారు. రైతుల పంటలను కాపాడటంతో పాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, పశు సంపదకు నష్టం వాటిల్లకుండా నాలుగు సూత్రాల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. వర్షపాతం తగ్గడం, జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం వంటి సమస్యలను ముందుగానే అంచనా వేసి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెలంగాణలోని గట్టి రాతి భూభాగాల్లో భూగర్భ జలాల నిల్వలు పరిమితంగా ఉన్నందున దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం.

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటిని అధికంగా వినియోగించే వరి సాగుపై ఆధారపడటాన్ని తగ్గించి, కంది, పెసర వంటి పప్పుధాన్యాలు, జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, తక్కువ నీటితో పండే అనుకూల పంటల సాగును ప్రోత్సహించాలని గాంధీరావు సూచించారు. రైతులకు కరువును తట్టుకునే స్వల్పకాలిక విత్తనాలను రాయితీపై సకాలంలో అందించాలని, వాతావరణ అంచనాలు, పంటల ఎంపికపై వ్యవసాయ శాఖ ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా రైతులకు ముందస్తు సమాచారాన్ని చేరవేయాలని సూచించారు.

### పంట నష్టానికి పరిహారం.. రైతులకు భరోసా.

వర్షాభావం, పంట నష్టం, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి అవసరమైన ప్రాంతాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. నీటి కొరత కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులకు పెట్టుబడి రాయితీలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. పంటల బీమా పరిహారాన్ని వేగంగా చెల్లించడంతో పాటు అర్హులైన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విపత్తు సహాయ నిధులు, ఇతర పథకాల ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు అప్పుల భారంతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

### తాగునీరు, పశుసంపదకు ప్రత్యేక రక్షణ.

కరువు పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటిని అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత కావాలని గాంధీరావు పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేయాలని సూచించారు. పశువులకు తాగునీరు, పచ్చి, ఎండు మేత కొరత రాకుండా పశుసంవర్ధక శాఖ చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో మేత నిల్వలు, నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని కోరారు. తాగునీటి సరఫరా, సాగునీటి అవసరాలకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### గ్రామస్థాయి పర్యవేక్షణతో ముందస్తు చర్యలు.

జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వ్యవసాయం, నీటిపారుదల, తాగునీటి సరఫరా, పశుసంవర్ధక, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని గాంధీరావు కోరారు. వర్షపాతం, జలాశయాల నీటిమట్టాలు, భూగర్భ జలాలు, పంటల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. రైతులపై పంటల మార్పిడి బాధ్యతను మాత్రమే మోపకుండా ప్రత్యామ్నాయ విత్తనాలు, సాంకేతిక సలహాలు, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రైతుల పంటలు, ప్రజల తాగునీరు, పశుసంపద, గ్రామీణ జీవనోపాధికి రక్షణ కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఎల్‌నినో విపత్తు నివారణ ప్రణాళికను తక్షణమే రూపొందించి అమలు చేయాలని కొండూరు గాంధీరావు విజ్ఞప్తి చేశారు.

# వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులంతో అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్

- నైపుణ్య విద్యకు పెద్దపీట.. నర్సరీ నుంచి రెండో తరగతి వరకు ప్రత్యేక తరగతులు

**(జక్కుల శ్రీకాంత్, ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 24:**



కరీంనగర్: భారతీయ విద్యా వ్యవస్థ అకడమిక్స్‌లో అగ్రగామిగా ఉన్నప్పటికీ, నైపుణ్య ఆధారిత విద్యలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి అన్నారు. విజయదశమి సందర్భంగా ఆస్ట్రేలియా పర్యటన విశేషాలను వెల్లడిస్తూ, అల్ఫోర్స్‌లో వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులంతో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి నర్సరీ నుంచి రెండో తరగతి వరకు తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

### నైపుణ్య, వృత్తి విద్యకు ప్రాధాన్యం

అక్టోబర్ 17 నుంచి 22 వరకు పశ్చిమ ఆస్ట్రేలియాలో పర్యటించిన ఆయన, వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది విద్యారంగ ప్రముఖులతో కలిసి యూనివర్సిటీలు, పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యా విధానం, కరిక్యులం, ఉపాధి అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు. విద్య కేవలం డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల తయారీకే పరిమితం కాకుండా సాంకేతిక, వృత్తి విద్య, వ్యవసాయం, క్రీడలు, సంగీతం తదితర రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో విద్యార్థులకు వివిధ రంగాలను ఎంచుకునే స్వేచ్ఛతో పాటు పరీక్షల ఒత్తిడి తక్కువగా ఉంటుందని వివరించారు.

### సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రస్తావన

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూనియర్ కళాశాలలను పాఠశాల స్థాయిలో విలీనం చేసే అంశంపై స్పష్టతనిచ్చిన నేపథ్యంలో, ఈ విధానం ప్రయోజనకరంగా ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విద్యా విధానం అమల్లో ఉందని, ఎనిమిదో తరగతి నుంచే బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, అగ్రికల్చర్ సైన్స్, స్పోర్ట్స్ వంటి సబ్జెక్టులను ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. అంతర్గత పరీక్షలకు 50 శాతం మార్కులు కేటాయిస్తున్నారని, మైనర్ పిల్లల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై అక్కడ చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ అనుమతులు తుది దశలో తల్లిదండ్రుల ఆసక్తికి అనుగుణంగా వెస్ట్ ఆస్ట్రేలియా కరిక్యులం అమలుకు ప్రభుత్వ ఆమోద ప్రక్రియ తుది దశకు చేరిందని తెలిపారు. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి చేయకుండా, ఐఐటీ, మెడిసిన్‌తో పాటు క్లాట్, సీఏ, వ్యవసాయం, క్రీడలు తదితర రంగాల్లోనూ ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యాసంస్థల్లో డిజిటల్ బోర్డులు, ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను ఆధునీకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎండీ ఖాజా పాషాను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు, తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 24**

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణం 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మైనారిటీ నాయకుడు ఎండీ ఖాజా పాషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ నయీం, ఎండీ అష్టల్, గెల్లి జయరాం, పోతరాజు శ్రీనివాస్, కటకం సతీష్, రొడ్డ శ్యామ్, సిల్వేరి సత్యనారాయణ, మత్తమారి శ్రీనివాస్, మునిమంద రమేష్, చిప్ప మనోహర్, పొట్ల సురేష్, 26వ వార్డు కౌన్సిలర్ ఇప్ప కుమారస్వామి, ఇప్ప రాజు తదితరులు ఖాజా పాషాను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు ఖాజా పాషాకు మనోధైర్యం కల్పిస్తూ, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి కాంగ్రెస్ పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డిల కేటాయించడం రాష్ట్ర బీసీ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం

- బీసీ సంఘం బీసీ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారోజు రత్నయ్య చారి

**సిద్దిపేట (అక్టోబర్ 24ప్రజా తీర్పు )**

ఈరోజు బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కాసగోని కిరణ్ కుమార్ ను సన్మానించడం జరిగింది.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నయ్య చారి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాలను బీసీల కేటాయించకుండా రెడ్డిల కేటాయించడం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి అని ఎస్సీ ఎస్టీలను నా బిడ్డలు అని ప్రతి సమావేశంలోమాట్లాడుతాడు.కానీ బీసీలకు అన్యాయం చేసి రెడ్డి సామాజిక వర్గానికి ముగ్గు చూపడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. బీసీలకు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించి తమ నీతి నిజాయితీ నిరూపించుకోవాలని లేనీ ఎడల రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఐలేష్ యాదవ్. మెరిచేలిని నరసింహ. బీసీ యువజన నాయకులు జిల్లా నాయకుడు హరి గౌడ్ కందికొండ మొగులయ్య బాల నరసయ్య ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- వారు చేస్తున్నా సమ్మె కు సంపూర్ణ మద్దతు
- బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

**నర్సంపేట అక్టోబర్ 24 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**




నేషనల్ హెల్త్ మిషన్ (ఎనీవీ) లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఈరోజు వారికి మద్దతుగా బి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత జిల్లా కార్యదర్శి గోలి సంధ్యలి ధర్నా లో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజులి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 12 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 17 విభాగాలలో పనిచేస్తున్న 17వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అప్పటివరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన ఆ ప్రయత్నాలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు 90 శాతం పేద మధ్యతరగతి ప్రజలకు వీరి ద్వారానే వైద్యం అందుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గత కొన్ని నెలల నుండి రాష్ట్రంలో ప్రత్యక్షంగా ఎక్కడ అమ్మబడటం లేదని ప్రజా వైద్య పైన ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో దీనిని బట్టే అర్థమవుతుందని అన్నారు వీరు చేస్తున్న సమ్మెకు సంపూర్ణమస్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా నాయకులు తంగేళ్ల సుజాత పిట్టల శ్రీలత సృజన, మాధవి పాల్గొన్నారు.

# విద్యా వికాసానికి తోడ్పడే బోధనా పద్ధతులపై శిక్షణ

- లయన్స్ క్వెస్ట్ ద్వారా ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 24)**




లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం కరీంనగర్‌లోని మంకమ్మతోట పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ మోరా భద్రేశం శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల నైపుణ్యాల పెంపునకు, విద్యార్థుల్లో మంచి విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికి లయన్స్ సంస్థ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన పాల్గొనడం మరింత ప్రోత్సహించింది. ఈ కార్యక్రమానికి చిదుర సురేష్ వల్లా కృష్ణ హరి కొల్లూరి ఆనందం పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ప్రసాద్ రావు సింగంరాజు శంకర్ ప్రసాద్ రెడ్డి, ముక్క శరత్ కృష్ణ కొండపల్లి రేణుక కోలఅన్నారెడ్డి తదితర ప్రముఖులు లయన్స్ సభ్యులు, విద్యారంగ ప్రతినిధులు హాజరయ్యారు. లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భావోద్వేగ సమతుల్యత, సానుకూల సంబంధాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సామాజిక బాధ్యత వంటి కీలక జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులకు విద్యార్థుల మానసిక, సామాజిక, విద్యా వికాసానికి తోడ్పడే ఆచరణాత్మక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అమూల్యమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తూ, లయన్స్ క్వెస్ట్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేయడానికి విశేషంగా కృషి చేస్తున్న పరమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ప్రసాద్ రావుకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో, విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడటంలో ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విశేష చొరవ చూపిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షులు మైదం శివకాంత్ నాయకత్వాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన క్లబ్ కార్యదర్శి బట్టు వినోద్, కోశాధికారి మెతుకు చైతన్య గార్ల సేవలను కూడా ప్రశంసించారు.విద్యారంగం ద్వారా సమాజ సేవ చేయడం, ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం, విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించడం తమ లక్ష్యమని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు తెలిపారు.ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించాలనే సంకల్పంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వివరించారు.ఉపాధ్యాయులకు సాధికారత -- భావి తరాలకు బలమైన పునాది అనే ఆశయంతో లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

**మంథని, అక్టోబర్ 24 (ప్రజాతీర్పు)**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురికి చెందిన తాపీ మేస్త్రీ బొద్దుల మల్లయ్య అకాల మరణం తీరని లోటని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మల్లయ్య తొమ్మిదో రోజు కార్య క్రమం సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి, మల్లయ్య కుమారుడు బొద్దుల రాజుకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మల్లయ్య తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగించేవారని, అందరితో ఆప్యాయంగా మెలిగేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యతని పేర్కొంటూ, మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బడికెల శ్రీనివాస్, ఆడిచర్ల సమ్మయ్య, సామల రమేష్, గడిపెల్లి శ్రీనివాస్, దూడపాక లింగయ్య, పుల్లె కృష్ణ, ఏగోలపు చిన్న సమ్మయ్య, ఎరుకల మనోహర్, కొండ లక్ష్మణ్, జంజర్ల సతీష్, కొండ వెంకటేష్, బుర్ల వెంకటేష్, తాటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ ప్రాణాలిక కమిటీ

## చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్)**

**అక్టోబర్ 24**

తాండూర్: తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ ఫ్లైఓవర్ కింద తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ ప్రాణాలిక కమిటీ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ జన్మదిన వేడుకలను తాండూర్ మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌వై మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాండూర్ మండల ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ పాషా మాట్లాడుతూ.. గాజుల ముఖేష్ గౌడ్ అనునిత్యం ఆటో కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. సుమారు 25 సంపత్సరాల పాటు జిల్లా అధ్యక్షుడిగా సేవలందించిన ఆయన ప్రస్తుతం ప్రాణాలిక కమిటీ చైర్మన్‌గా, మంచిర్యాల కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రతి ఒక్కరితో సన్నిహితంగా ఉంటారని పేర్కొన్నారు.ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం తన వ్యక్తిగత పనులను సైతం పక్కనపెట్టి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న గాజుల ముఖేష్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండలానికి చెందిన ఆటో కార్మిక నాయకులు, ఆటో కార్మికులు, బిర్యానీ ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

- పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తు నివేదికలపై ప్రత్యేక దృష్టి
- ప్రజలకు పోలీస్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ శనివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందుబాటు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు పోలీస్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లోని ఈ-కాప్స్ విభాగం, రైటర్స్ రూమ్‌ను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ పనితీరు, కేసులకు సంబంధించిన సమాచార నమోదు, రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ-సాక్ష్య వివరాల నవీకరణ, పెండింగ్ కేసులు, ఈ-సమ్మన్లు, ఎఫ్ఐఆర్‌ల నమోదు, దర్యాప్తు నివేదికల తయారీ, సంబంధిత రికార్డుల నవీకరణపై ఈ-కాప్స్ రైటర్‌తో పాటు రూరల్ ఎస్ఐ పిల్లల రాజుతో ఎస్పీ చర్చించారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని, పెండింగ్ పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. దర్యాప్తులో నాణ్యత, పారదర్శకత పాటించాలని, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.

## రూ.4.83 కోట్ల విలువైన గంజాయి ధ్వంసం

- వరంగల్ కమిషనరేట్ పరిధిలో 106 కేసులకు సంబంధించి 967.864 కిలోల గంజాయి నిర్మూలన..

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 106 కేసులకు సంబంధించి పోలీసులు స్వాధీనం చేసుకున్న 967.864 కిలోల గంజాయిని అధికారుల నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. దీని విలువ సుమారు రూ.4.83 కోట్లు ఉంటుందని పోలీస్ కమిషనరేట్ వెల్లడించింది. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ చైర్మన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పర్యవేక్షణలో హనుమకొండ మండలం అమ్మవారిపేట గ్రామ శివారులోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ భస్మీకరణ ప్లాంట్‌లో గంజాయిని ధ్వంసం చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిరంతరం చర్యలు చేపడుతోందని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి పోలీస్ శాఖ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, సీసీఆర్బీ ఏసీపీ డేవిడ్ రాజు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిగోరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి
- మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**



వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ శనివారం కొత్తపల్లిగోరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావు, ఘణపురం సీఐ కర్ణాకర్ రావు, ఎస్ఐ త్రిలోక్‌నాథ్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి

- రైతుల పంట నిల్వకు భరోసా
- పాత సూర్యాపేటలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాముకు శంకుస్థాపన.
- నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 24**

రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ ఉంచుకునేందుకు ప్రజా ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతన్నకు అండగా నిలుస్తోందని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు అన్నారు. శనివారం ఆత్మకూర్ (ఎస్ ) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మండల రైతులకు ఉపయోగపడేలా భారీ సామర్థ్యంతో గోదాము నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రహదారులపై ఆరబెట్టాల్సి వస్తోందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిల్వ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. గిడ్డంగుల సంస్థ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, ఆత్మకూర్ (ఎస్ ) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు రామచంద్రారెడ్డి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పురుషోత్తం, జిల్లా, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్రిమినల్ చట్టాలపై సాయుధ దళాల సిబ్బందికి శిక్షణ

**ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో**

నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సాయుధ దళాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సూచనల మేరకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాయుధ దళాల విభాగంలో కానిస్టేబుల్ నుంచి కమాండెంట్ స్థాయి వరకు పనిచేస్తున్న మొత్తం 971 మంది సిబ్బందిని 20 బ్యాచ్‌లుగా విభజించారు. మడికొండలోని కమిషనరేట్ పోలీస్ శిక్షణ కేంద్రంలో రోజుకు ఒక బ్యాచ్ చొప్పున శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా శనివారం మొదటి బ్యాచ్‌కు శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపల్, ఏసీపీ రమణబాబు పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా నూతన క్రిమినల్ చట్టాలు, ఎఫ్ఐఆర్ నమోదు విధానం, అరెస్టు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర స్థలంలో సాక్ష్యాధారాల సేకరణ, ధర్నాల నిర్వహణ, ముందస్తు అరెస్టులు, నేరాల వర్గీకరణ, మహిళలపై జరిగే నేరాలు, ఉగ్రవాద సంబంధిత చట్టాలు, సైబర్ నేరాలు, నేర విచారణలో పోలీసులకు ఉన్న అధికారాలు తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. నూతన చట్టాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించడం, చట్టబద్ధమైన విధుల నిర్వహణలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీస్ కమిషనరేట్ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లా శిక్షకులు ఇన్‌స్పెక్టర్ సూర్యప్రకాశ్, సహాయక న్యాయ శిక్షకులు ఎస్ఐలు విజయ్, దేవేందర్, ఆర్ఐ ఉదయభాస్కర్, ఆర్ఎస్ఐ రమేష్‌తో పాటు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్ ను ఢీ కొన్న గుర్తుతెలియని వాహనం

**హుస్నాబాద్ అక్టోబర్ 24 రవీందర్ ప్రజా తీర్పు**



మార్నింగ్ వాక్ చేస్తున్న వ్యక్తిని గుర్తుచేయని వాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... హుస్నాబాద్ పట్టణానికి చెందిన గాజుల దేవేందర్ (55) ఉదయం వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన హుస్నాబాద్--సిద్దిపేట రహదారిపై హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా చోటుచేసుకుంది. గాజుల దేవేందర్ రోజూలాగే శనివారం ఉదయం వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడిని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితున్ని పట్టుకునే పనిలో ఉన్నారు.

# పుష్కర ఘాట్ పనులకు అందరూ సహకరించాలి

- భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం
- రూ.70 కోట్లతో మంథని ప్రాంతంలో అభివృద్ధి
- పనులను పరిశీలించిన ఎండోమెంట్ కమిషనర్.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మంథని, అక్టోబర్ 24 (ప్రజాతీర్పు)**



మంథని గోదావరి పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు కోరారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం మంథని గోదావరి తీరంలో కొనసాగుతున్న పుష్కర ఘాట్ అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఘాట్ నిర్మాణం, రహదారుల అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పుష్కరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పవిత్ర గోదావరి తీరంలోని మంథని పుష్కర ఘాట్‌కు ఆధ్యాత్మికంగా విశిష్ట గుర్తింపు ఉందని, ఈ ప్రాంతాన్ని మరో ప్రయాగను తలపించేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అధికారులు తెలిపారు. పనుల్లో జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారమే ఇసుక వినియోగం పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు షరతులతో కూడిన అనుమతులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. గోదావరి తీరంలోని ఇసుకను ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. అనుమతించిన ప్రాంతం నుంచి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెండరు నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరేజీ రుసుమును తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు మంథని ప్రాంతంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతోంది. ఇందులో మంథని బస్టాండ్ నుంచి గోదావరి తీరం వరకు రహదారి అభివృద్ధికి రూ.22 కోట్లు, పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.28 కోట్లు, దేవాదాయ శాఖ పరిధిలోని పనులకు రూ.10 కోట్లు, మున్సిపాలిటీ పరిధిలో రెండో స్థాయి అభివృద్ధి పనులకు రూ.10 కోట్లు కేటాయించారు. ఈ పనులు పూర్తయితే పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా, పుణ్యస్నానాలు, ఇతర అవసరాలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. మంథని ప్రాంత అభివృద్ధికి కూడా ఈ పనులు దోహదపడనున్నాయి. నాణ్యతలో రాజీ వద్దు పుష్కరాల అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మంత్రి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యవేక్షణలో సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిపోద్దీన్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సీఐ బుద్ధే స్వామి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో పటిష్ఠ ప్రణాళిక

- కోర్టులతో సమన్వయం.
- బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం.
- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 24**



కేసుల దర్యాప్తులో ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా, చట్ట నిబంధనలకు అనుగుణంగా పని చేయడంతో ఉత్తమ ఫలితాలు సాధించడం, తద్వారా బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు కేసులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని, బాధితులకు సత్వర బరోసా, న్యాయం అందుతుంది, త్వరగా కేసులు పరిష్కారం అవుతాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారు తెలిపారు. కేసులు నమోదు, దర్యాప్తు, సకాలంలో నేర అభియోగ పత్రాల దాఖలు, సకాలంలో దర్యాప్తు, వాగ్మూలం నమోదు, ఈ సాక్ష సద్వినియోగం, ఈ-సమన్స్ పంపించడం, ఆధారాల సేకరణ, జైలు శిక్షలు, కోర్టుల సమన్వయం, నాట్ గ్రిడ్ యాప్ వినియోగం, సైబర్ మోసాల్లో నగదు రికవరీ, రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సేవలు మొదలగు అంశాలపై జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు సమీక్ష నిర్వహించారు. పోక్సో కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన ప్రణాళిక, లీగల్ సహాయం, కోర్టు వ్యవహారాలు, వాగ్మూలం సేకరణ, సాక్ష్యాధారాల నమోదు మొదలగు అంశాలపై పోక్సో కోర్టు పీపీ రఘురామయ్య అధికారులకు అవగాహన కల్పించారు. కేసుల నమోదు నుంచి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయడం వరకు ప్రతి దశలోనూ అధికారులు, సిబ్బంది నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. దర్యాప్తు ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత కాలపరిమితులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. కేసుల స్వభావం, తీవ్రత ఆధారంగా దర్యాప్తును ప్రణాళికాబద్ధంగా చేపట్టి, వర్తించే చట్టపరమైన కాలపరిమితులకు అనుగుణంగా 60 రోజులు, 90 రోజుల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నేర పరిశోధనలో డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా సేకరించడం, భద్రపరచడం, కేసుల దర్యాప్తులో వాటిని చట్టబద్ధంగా వినియోగించుకోవడంపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సాక్ష పోర్టల్ ను సమర్థవంతంగా వినియోగించాలి. బాధితుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, నిబంధనల ప్రకారం ఇంటివద్ద నుండి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని అవసరమైన సందర్భాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. నేరాల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందేందుకు నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వ్యవస్థలను నిబంధనలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను నిరంతరం సమీక్షిస్తూ పెండింగ్ ఉంచకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లను సకాలంలో దాఖలు చేయడంతో పాటు, కోర్టులకు కేసు ఫైళ్లను నిర్ణీత సమయంలో పంపించడం, కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా న్యాయ ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పురోగతిని సమీక్షిస్తూ, సాక్షుల హాజరు, సంబంధిత రికార్డుల సమర్పణ, దర్యాప్తు అధికారుల సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, కన్విక్షన్ రేటును పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఈ-చలానాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం..

పిఎం రహత్ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 38 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల గుర్తింపు.. 108 అంబులెన్స్ సిబ్బందితో, ఆసుపత్రుల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, డయల్ 112 కాల్స్‌పై వేగంగా స్పందించాలి పోలీసులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించి, ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం రహిత్ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 38 ప్రభుత్వ, ప్రభుత్వేతర ఆసుపత్రులను గుర్తించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆలస్యం చేయకుండా సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించి, సకాలంలో వైద్య చికిత్స అందేలా చూడాలని సూచించారు. ప్రమాద ఘటనలు జరిగినప్పుడు పోలీసు సిబ్బంది 108 అంబులెన్స్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని, క్షతగాత్రులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్స అందించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, డీఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పోక్సో కోర్టు పీపీ రఘురామయ్య స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దుమ్ అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిఐ లు రాజశేఖర్, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు, శివ శంకర్, రామకృష్ణా రెడ్డి, వెంకటయ్య, చరమంద రాజు, ప్రతాప్ లింగం, ఇన్స్పెక్షన్ టెక్నాలజీ ఎస్సై సాయిరామ్, డీసీఆర్బీ ఎస్సై ఝాన్సి, ఎస్ఐ లు కోర్టు డ్యూటీ సిబ్బంది, స్టేషన్ సెక్షన్ ఆఫీసర్స్, పోలీస్ స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



# జన్ కళ్యాణ్ దివస్ ను విజయవంతం చేయండి

బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం

**హుస్నాబాద్ అక్టోబర్ 24 రవీందర్ ప్రజా తీర్పు**

భారత రాజ్యాంగ రక్షణ కోసం బహుజన ఉద్యమ బలోపేతం కోసం జన్ కళ్యాణ్ దినస్ కి ప్రజలు సహకరించి విరాళాలు అందించాలని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. శనివారం హుస్నాబాద్ అసెంబ్లీ కేంద్రం లో స్థానికి రాజ రాజేశ్వర కళ్యాణ మండపం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం అసెంబ్లీ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కి అసెంబ్లీ అధ్యక్షులు వేల్పుల రాజు కి ప్రధాన కార్యదర్శి దూండ్ర రాంబాబు కి జన్ కళ్యాణ్ దివస్ విరాళాల సేకరణ రిజిస్టర్ లు అందించారు. బహుజన్ సమాజ్ పార్టీ సమాజం లో పేద ప్రజల రెక్కల కష్టం నుండి బహుజనుల చెమట చుక్కల నుండి వచ్చిన విరాళాల తో మాత్రమే ఈ ఉద్యమం ను ముందుకు తీసుకునడుపుతుందని అన్నారు . దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని బిజెపి ఆర్ ఎస్ ఎస్ కలిసి రాజ్యాంగం ను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఒకవేళ రాజ్యాంగం రద్దు అయితే బహుజనులు శాశ్వత భానిసత్వం లోకి పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ బిజెపి రాజ్యాంగానికి విరుద్ధంగా నడుస్తున్నాయని అన్నారు. అసెంబ్లీ లో ప్రజలు బహుజన ఉద్యమం బలోపేతం కోసం పార్టీ నాయకులకు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్, పార్లమెంట్ ఇంచార్జి దొడ్డే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అడ్వకేట్ జోరుపోతుల రవీందర్, అసెంబ్లీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు వేల్పుల రాజు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దూండ్ర రాంబాబు , సీనియర్ నాయకులు మారపెల్లి సుధాకర్ , వంతడుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు



# తిలక్ వర్మ హాఫ్ సెంచరీ.. ఉత్కంఠ పోరులో గెలిచిన టీమిండియా

ఇండియా-న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం జరిగిన రెండో టీ20లో టీమిండియా విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠ సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను అందించింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ అర్ధ సెంచరీతో చెలరేగడంతో టీమిండియాకు విజయం దక్కింది. మొదట టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. అనంతరం 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు త్వరగా వికెట్లు కోల్పోయింది. 4.4వ ఓవర్‌లో, 40 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ సంజూ శాంసన్ 14 పరుగులకు ఔటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ 4 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చాలా రోజుల తర్వాత టీ20లోకి ఎంట్రీ ఇచ్చిన వైభవ్ నిరాశపరిచాడు. ఆ తర్వాత జట్టు 56 పరుగుల వద్ద అభిషేక్ శర్మ (27 పరుగులు) ఔటయ్యాడు. దీంతో టీమిండియా 56 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 7 పరుగులు మాత్రమే చేసి 4వ వికెట్‌కు వెనుదిరిగాడు. అప్పటికే బ్యాటింగ్‌లో ఉన్న అక్షర్ పటేల్ కూడా వెంటనే ఔటయ్యాడు. దీంతో 71 పరుగులకే టీమిండియా 5 వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులో తిలక్ వర్మ, నమన్ ధీర్ ఉన్నారు. తిలక్ వర్మ నెమ్మదిగా ఆడుతూ వికెట్లు పడకుండా కాపాడాడు. నమన్ ధీర్ మాత్రం తనదైన దూకుడు శైలిలో ఆడుతూ జట్టు స్కోరును పరుగులెత్తించాడు. అయితే, 14.5వ ఓవర్‌లో, జట్టు స్కోరు 113 ఉన్నప్పుడు నమన్‌ధీర్ కూడా ఔటయ్యాడు. 31 పరుగులు చేసిన నమన్ ధీర్ మిచెల్ శాంట్నర్ బౌలింగ్లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో నితీష్ కుమార్ రెడ్డి బ్యాటింగ్‌కు దిగాడు.



# నర్మెట జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఇంచార్జ్ డీఈవో రమేష్, దాత సుచిర్ ఇండియా చైర్మన్ కిరణ్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా తీర్పు )**

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలంలోని నర్మట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి అధ్యక్షతన శనివారం రోజు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి సి. రమేశ్, సుచిర్ ఇండియా చైర్మన్ డాక్టర్ కిరణ్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు నైతిక విలువలను పాటిస్తూ, కంటికి రెప్పలా కాపాడే తల్లిదండ్రులను, దారి చూపే గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో సుచిర్ ఇండియా గ్రూప్ వారు అందించిన 2 లక్షల 25 వేల రూపాయల నిధులతో నిర్మించిన సి డబ్ల్యూ ఎస్ ఎన్ ( వికలాంగుల విద్యార్థుల మరుగుదొడ్లు ) టాయిలెట్లను ప్రారంభించడం జరిగింది. అనంతరం గత పదవ తరగతిలో ఉత్తీర్ణులైన 74 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ సి లో 587 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిన రేకులపల్లి అమూల్యకు సుచిర్ ఇండియా చైర్మన్ నగదు బహుమతి అందించి భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ దేశి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ , గ్రామ నాయకులు కూతురు రాజిరెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, ఉప్పాల నారాయణ,అజిత్, శ్రీనివాస్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకన్న,, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఆరు గ్యారంటీలు.. 420 మోసాలు': కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన ఏనుగుల రాకేష్ రెడ్డి

- సొంత జేబులు నింపుకోవడానికేనా అధికారం? బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ధ్వజం

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్,ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 24,**




?భద్రాచలం:రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అమలుకాని హామీలతో గద్దెనెక్కిన హస్తం పార్టీ నేతలు కేవలం తమ సొంత ఆస్తులు పెంచుకోవడంలోనే నిమగ్నమయ్యారని బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక తెలంగాణ టూరిజం హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు.

### ప్రజలను గాలికి వదిలేశారు!

అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఒక్కటంటే ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం కూడా సక్రమంగా చేరలేదని రాకేష్ రెడ్డి మండిపడ్డారు. "ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని ఊదరగొట్టారు.. తీరా అధికారంలోకి వచ్చాక అవన్నీ 420 మాయమాటలని తేలిపోయింది. ప్రజలను నట్టేట ముంచి, పాలకులు మాత్రం తమ జేబులు నింపుకుంటున్నారు" అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. పాలన చేతగాక సామాన్యులను, యువతను పూర్తిగా గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గత బీఆర్ఎస్ పాలనే స్వర్ణయుగం

గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, ప్రజలంతా సుఖసంతోషాలతో గడిపారని రాకేష్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, రాబోయే రోజుల్లో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడటం ఖాయమని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశానిర్దేశం

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో రాకేష్ రెడ్డి సమావేశమై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను త్వరితగతిన, తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ. సునీల్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జపాన్ క్రీడాకారిణి హినా అకేచిపై విజయం..

# ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరుకున్నారు. శనివారం జరిగిన సెమీ ఫైనల్‌లో జపాన్ క్రీడాకారిణి హినా అకేచిపై విజయం సాధించి, ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. శనివారం పీవీ సింధు-హినా అకేచి మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇది మూడు గేమ్‌ల మ్యాచ్. ఈ మ్యాచ్‌లో 21-10, 20-22, 21-16తో హినా అకేచిపై సింధు విజయం సాధించింది. దాదాపు ఒక గంట 13 నిమిషాలపాటు మ్యాచ్ సాగింది. ఈ మ్యాచులో విజయంతో సింధు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరింది. ఫైనల్‌లో దక్షిణ కొరియా క్రీడాకారిణి, వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకర్ అన్ సే యంగ్‌తో తలపడనుంది. ఇది సింధు రెండో సూపర్ 750 ఫైనల్ మ్యాచ్. గత జూలైలో పీవీ సింధు జపాన్ ఓపెన్‌లో విజయం సాధించింది. ఉమెన్స్ సింగిల్స్ టైటిల్ సాధించింది. సింధు ప్రస్తుతం ప్రపంచంలో 11వ ర్యాంకులో కొనసాగుతోంది. ఈ రోజు సింధు సెమీ ఫైనల్ మ్యాచ్ గెలిచిన జపాన్ క్రీడాకారిణి అకేచి వయసు 21కాగా.. ఆమె 22వ ర్యాంకులో కొనసాగుతోంది. ఇప్పుడు సింధు వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకులో ఉన్న క్రీడాకారిణితో తలపడనుండటంతో ఈ మ్యాచ్ ఆసక్తికరంగా నిలవనుంది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సింధు ఒలంపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన సంగతి తెలిసిందే.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020